KR TV

# మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...




Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 01 సంచిక 166 | ఆదివారం 18 మే 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 వెల: 3 రూ/-



# కోటి మందిని కోటీశ్వరులను చేస్తాం

## సీఎం రేవంత్ రెడ్డి

• మహిళా శక్తిని ఇందిరాగాంధీ ప్రపంచానికి చూపించారు • మహిళాశక్తిని కాంగ్రెస్ ఎప్పుడూ గౌరవిస్తుంది • యూపీఏ-1, యూపీఏ-2కు సోనియా సారథ్యం వహించారు • దేశానికి మేలు చేసే చట్టాలు తెచ్చేందుకు కృషి చేశారు • కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేది మా లక్ష్యం • మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నాం • ఉచిత బస్సు పథకంతో ఆర్టీసీ కూడా లాభాల్లో నడుస్తోంది • ఇందుకోసం ఆర్టీసీకి రూ.5,200 కోట్లు చెల్లించాం • ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ మహిళలకు అప్పగించాం • మహిళా సంఘాలను బలోపేతం చేసే నిర్ణయాలు తీసుకున్నాం • అంబానీ, అదానీతో పోటీపడేలా మహిళలకు ప్రోత్సాహం-సీఎం 2 లో

దేశాన్ని గెలిపించిన శక్తి .. మహిళలదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇండియా, చైనా యుద్ధం జరిగినపుడు, 1971లో పాకిస్థాన్‌తో యుద్ధం జరిగిన సమయంలోనూ ఇందిరమ్మ మహిళా శక్తిని ప్రపంచానికి చాటారని గుర్తుచేశారు. శనివారం జూబ్లీహిల్స్ జేఆర్‌సీ కన్వెన్షన్‌లో వి హబ్ విమెన్ యాక్సిలరేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమం ఆవరణలో స్వయం సహాయక సంఘాల మహిళల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. మహిళా శక్తిని కాంగ్రెస్ ఎప్పుడూ తక్కువ అంచనా వేయలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు.

దేశానికి మహిళలు ఆదర్శం మహిళా శక్తి దేశానికి అండ అని నిరూపించినా ఘనత కాంగ్రెస్‌దని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తికి చేయూతనిచ్చే చాలా కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో తమ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించి మహిళలకు ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ నజరానా అందించారని గుర్తుచేశారు. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ లాభాల బాటలో నడుస్తోందని చెప్పారు.

# పాక్ ఉగ్ర కుట్రలను ప్రపంచ దేశాలకు వివరించేందుకు ఎంపీల బృందం..



2 లో

ఉగ్రవాదంపై పోరులో పాకిస్థాన్ ను ఏకాకిని చేసే దిశగా వేగంగా అడుగులేస్తోంది భారత్.. పాకిస్థాన్ ఉగ్రవాద చర్యలను ప్రపంచం ముందు పెట్టేందుకు ఏడుగురు ఎంపీల అధ్యక్షతన అఖిలపక్ష బృందాలను ఏర్పాటు చేసింది కేంద్రం. ఈ ఏడుగురు ఎంపీలలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శశి థరూర్ కి చోటు దక్కింది. అయితే కాంగ్రెస్ పంపిన జాబితాలో శశి థరూర్ పేరు లేకపోవడం గమనార్హం.పాక్ నిజస్వరూపాన్ని ప్రపంచం ముందు ఉంచేందుకు పంపే బృందం కోసం పేర్లు ప్రతిపాదించాలని శుక్రవారం కేంద్రమంత్రి కిరణ్ రిజిజు కాంగ్రెస్ ను కోరారు.

# నేను కూడా సీమ బిడ్డనే.. ఫ్యాక్షన్‌ను కూకటివేళ్లతో పెకిలించా..

## - సీఎం నారా చంద్రబాబు నాయుడు


2 లో

నేను కూడా రాయలసీమ బిడ్డనే.. రాయలసీమలో ఫ్యాక్షన్ ఉండేది.. ఫ్యాక్షన్ ను కూకటివేళ్లతో పెకిలించాను అన్నారు సీఎం నారా చంద్రబాబు నాయుడు.. కర్నూలు జిల్లాలో పర్యటించిన ఆయన.. కేంద్రీయ విద్యాలయ సమీపంలో ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొన్నారు.. ప్రజా వేదికలో పీ4 విధానంలో భాగంగా బంగారు కుటుంబాలు, మార్గదర్శులతో ముఖాముఖి నిర్వహించారు.. డ్రోన్, స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర తదితర స్టాళ్లను పరిశీలించారు.. ఆ తర్వాత సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. గతంలో ఐదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు కనీసం రోడ్ల గుంతలు కూడా పూడ్చలేదని దుయ్యబట్టారు.. ఫ్యాక్షన్ తో గ్రామాలు నిర్వీర్యమై ఎగతాలిగా సినిమాలు తీసేవాళ్లు.. రాయలసీమలో ఎక్కడ లేని విధంగా 4 విమానాశ్రయాలు ఉన్నాయి.. గ్రీన్ ఎనర్జీ హబ్ గా రాయలసీమను తీర్చిదిద్దుతాం అని ప్రకటించారు.. ఓర్వకల్, కొప్పర్తి మౌలిక వసతులతో పారిశ్రామిక వాడలు ఏర్పాటు.. రాబోయే రోజుల్లో పోలవరం నుంచి బనకచర్ల పూర్తి చేస్తే గేమ్ చెంజర్ అవుతుంది.. ప్రతి ఎకరాకు నీరు అందించవచ్చు అని వెల్లడించారు.

# మే నెలాఖరులో లేదా జూన్ మొదటి వారంలో మంత్రి వర్గ విస్తరణ


2 లో

సీఎం మార్పు ప్రతి పక్షాల తప్పుడు ప్రచారమన్నారు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్. మే నెలాఖరులో లేదా జూన్ మొదటి వారంలో మంత్రి వర్గ విస్తరణ ఉండే అవకాశం ఉందన్నారు. పలు సమీకరణాల వల్లే మంత్రి వర్గ విస్తరణలో జాప్యం జరుగుతోందన్నారు. మంత్రులు అందరం కలిసే ఉన్నామని.. కావాలనే కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. ప్రజలకు ఉన్న అవసరాలు తీర్చడమే తమ ముందున్న లక్ష్యమన్నారు.


# మానవాళికి పాకిస్థాన్ ప్రమాదకరంగా మారింది

## ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ


2 లో

పాకిస్థాన్ ఎన్నో ఏళ్లుగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నదని, ఆ దేశం మానవాళికి ప్రమాదకరంగా మారినట్లు ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. ఇటీవల జరిగిన పెహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో.. పాకిస్థాన్ చర్యల గురించి ప్రపంచ దేశాలకు తెలియజేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆల్ పార్టీ బృందాన్ని పంపుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ అంశాన్ని పేర్కొన్నారు.

# ఉగ్ర కుట్రలకు ప్రతిఫలం ఏంటో పాకిస్తాన్ చూసింది..


2 లో

పహల్గామ్ ఉగ్ర దాడికి భారత్ ప్రతీకారం తీర్చుకోవడంతో.. బీజేపీ ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్ పై తిరంగ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్యాంక్ బండ్ కిక్కిరిసింది. మువ్వన్నెల జెండాలతో ట్యాంక్ బాండ్ నిండిపోయింది. సమాజంలోని అన్ని వర్గాల పౌరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. భారతదేశం ఎవరి దయా దక్షిణ్యాల మీద లేదన్నారు. భారతదేశ సత్తా ఏందో మోడీ నాయకత్వంలో ప్రపంచానికి చూపాం.. అమరులకు జోహార్లు అర్పిస్తూ భారత్ మాతా కీ జై అన్నారు.

# “నాకు సరైన క్రెడిట్ ఇవ్వలేదు..

## కాల్పుల విరమణపై మరోసారి స్పందించిన ట్రంప్

● అణు యుద్ధం లాంటి పరిస్థితిని నివారించాను ● అమెరికా పెద్ద దౌత్య విజయాన్ని సాధించింది ● ఈ అంశంపై నాకు సరైన క్రెడిట్ ఇవ్వలేదు ● అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలు


2 లో

# వారిని ఇబ్బందులు పెట్టొద్దు..


## అధికారులకు మంత్రి సీతక్క క్లాస్

ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులు చాలా ఇబ్బందులు పడుతున్నారని మంత్రి సీతక్క అన్నారు. గిరిజనుల సమస్యలను పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. శనివారం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ములుగు నియోజకవర్గానికి సంబంధించి ఏజెన్సీ ప్రాంతాల్లో నూతన రోడ్లు, ప్రభుత్వ భవనాల నిర్మాణం, పెండింగ్ పనులు, పనుల పురోగతిపై మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పీసీసీఎఫ్ డాక్టర్ జి.అపర్ణ, ములుగు, మహబూబాబాద్ డీఎఫ్‌ఓలు, ఐటీడీఏ ఇంజనీర్లు, అధికారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.


2 లో

## నేటి మాట

ఈ రోజుతో మీ జీవితం పూర్తయిపోతే.. ఏ పనులను చేయకపోయినా ఫర్వాలేదని అనుకుంటారో.. అలాంటి పనులను మాత్రమే రేపటికి వాయిదా వేయండి.



- పాబ్లో పికాసో

# రాష్ట్ర అభివృద్ధిని అందుకునే శక్తి

## దేశంలో ఏ రాష్ట్రానికి లేదు : డిప్యూటీ సీఎం

● అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణ టాప్-భట్టి
● అడ్డగోలుగా మాట్లాడేవారికి అభివృద్ధితోనే సమాధానం
● పదేళ్లుగా ప్రజల సొమ్మును దుబారా చేశారు
● రాష్ట్రం ఎదుగుదల చూడలేక విమర్శలు చేస్తున్నారు
● గిరిజనుల కోసం రూ.12,500 కోట్లతో ఇందిర సౌర జలవికాసం
● రికార్డు స్థాయిలో విద్యుత్ సరఫరా చేశాం
● గోదావరిపై నావిగేషన్‌కు అధ్యయనం చేయిస్తాం-భట్టి


2 లో

# అవును మాపై దాడులు జరిగాయి

## పాక్ ప్రధాని


2 లో

పహెల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ‘ఆపరేషన్ సిందూర్ ’ చేపట్టింది. దాయాదిపై భారత సాయుధ దళాలు విరుచుకుపడ్డాయి. మిస్సైల్స్ లో కీలక వైమానిక స్థావరాలను ధ్వంసం చేశాయి. అయితే, ఈ నష్టంపై ఇప్పటివరకు పెదవి విప్పని పాక్ ఇప్పుడు స్పందించింది. పాక్ పై దాడులు జరిగినట్లు అంగీకరించింది. భారత క్షిపణుల దెబ్బ తమకు తగిలిందని స్వయంగా ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ధ్రువీకరించారు. శుక్రవారం రాత్రి జరిగిన ఓ కార్యక్రమంలో ఈ విషయంపై షెహబాజ్ మాట్లాడారు. మే 9-10 మధ్య రాత్రి సమయంలో రావిల్పిండిలోని నూర్ ఖాన్ సహా ఇతర వైమానిక స్థావరాలపై భారత్ దాడి చేసినట్లు పాక్ ప్రధాని అంగీకరించారు.

KR TV మన క్రాంతి ఇది వాస్తవ పత్రిక...



## కోటి మందిని కోటీశ్వరులను చేస్తాం: సీఎం రేవంత్

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ పాఠశాలల నిర్వహణను అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో ఆడబిడ్డలకు అప్పగించామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

మహిళా సంఘాలకు భరోసా..

'విద్యార్థుల యునిఫార్మ్ కుట్టుపనిని మహిళా సంఘాలకు అప్పగించి వారికి భరోసా అందించాం. వ్యాపారంలో మహిళలను ప్రోత్సహిస్తున్నాం. పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాలను చేసేందుకు మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నాం. అదానీ, అంబానీలకు పరిమితమైన వ్యాపారాలను మహిళలు చేసేలా ప్రోత్సహిస్తున్నాం. శిల్పారామంలో స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల ప్రదర్శనకు స్టాల్స్‌ను కేటాయించాం. ఆడబిడ్డలు ఆత్మగౌరవంతో నిలబడినప్పుడే రాష్ట్రం ఆర్థికంగా పురోగతి సాధిస్తుందని మేం నమ్ముతున్నాం. స్వయం సహాయక సంఘాల సభ్యుల సంఖ్యను కోటికి పెంచుకోవాలని కోరుతున్నా. మీ రేవంతన్నగా మీకు ప్రోత్సాహం అందిస్తాం' అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

ఆర్థిక క్రమశిక్షణ మా ఆడబిడ్డల సొంతం..

'దేశంలో రూ.16 లక్షల కోట్లు కార్పొరేట్ కంపెనీలకు అప్పు ఇస్తే ఎగ్గొట్టి దేశం విడిచి వెళ్లారు. కానీ ఆడబిడ్డలకు అప్పు ఇస్తే.. ఒక్క రూపాయి ఎగ్గొట్టకుండా వడ్డీతో సహా చెల్లిస్తున్నారు. ఆర్థిక క్రమశిక్షణ మా ఆడబిడ్డల సొంతం. ఇప్పటికే వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాన్ని మహిళలకు అప్పగించాం. మీరు సమర్థవంతంగా నిర్వహిస్తే అవసరమైతే మరో వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నాం. స్వయం సహాయక సంఘాల మహిళలు ఉత్పత్తి చేసిన వాటినే రాష్ట్రానికి వచ్చే అతిథులకు బహుమతులుగా అందిస్తున్నాం. తెలంగాణ ఆడబిడ్డలను ప్రోత్సహించడమే మా ప్రభుత్వ విధానం. పట్టణ ప్రాంతాల్లోని మహిళలను స్వయం సహాయక సంఘాల్లో చేర్చేందుకు ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశిస్తున్నా. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం'అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధిని అందుకునే శక్తి దేశంలో ఏ రాష్ట్రానికి లేదు : డిప్యూటీ సీఎం

తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శనివారం కొత్తగూడెం జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా, ఆయన "ఇందిరా సౌర గిరి జలవికాసం" పథకాన్ని ప్రారంభిస్తామని, దీని ద్వారా గిరిజనుల ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకు, అడవుల రక్షణకు, అలాగే వారికి వ్యవసాయ రంగంలో ఆదాయం కల్పించేందుకు 12,500 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం గిరిజనులకు ఏ రూపాయి భారమూ లేకుండా అమలు చేయబడుతుందని ఆయన స్పష్టం చేశారు.

ఈ పథకం కింద, గిరిజనుల కొరకు సోలార్ ప్యానళ్ల ద్వారా విద్యుత్ ప్రొవైడింగ్, డ్రిప్ మరియు స్ప్రింక్లర్ వ్యవస్థల ద్వారా సాగు నీటిని అందజేయడం, ఉద్యాన పంటలు వంటి అవకాడో, వెదురు పంటలను సాగుచేయించడం అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు. "ఈ పథకం ద్వారా గిరిజనులు ప్రతి మూడు లేదా ఆరు నెలలకు ఆదాయం పొందగలుగుతారు" అని డిప్యూటీ సీఎం వివరించారు.

అలాగే, మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర విద్యుత్ రంగంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన సంక్షేమ చర్యలను కొనియాడారు. "కరెంటు వచ్చిందంటే కాంగ్రెస్ తీసుకురావడం, కేసీఆర్ మాత్రం ఇదివరకే చేసిన పనులపై దుష్ప్రచారం చేయడమే" అంటూ ఆయన వ్యాఖ్యానించారు.

పరిశ్రమల అభివృద్ధి, రాజధాని స్థాయి ప్రాజెక్టుల దృష్టి

ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ పరిశ్రమలు ు సాఫ్ట్వేర్, ఫార్మా, విద్యుత్, హెల్త్, హౌసింగ్ ు అభివృద్ధికి దోహదం చేస్తాయని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. "రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సమగ్ర ప్రణాళికలు అమలు చేయబడుతున్నాయి. ఇందుకు పలు రీజినల్ రింగ్ రోడ్లు, ఫార్మా, అగ్రికల్చర్ క్లస్టర్లు రూపొందిస్తున్నాం" అని ఆయన వెల్లడించారు.

ఇక, సీతారామ ప్రాజెక్టు ప్రాధాన్యతగా కొనసాగిస్తూ, కాలువల నిర్మాణం కోసం భూసేకరణ చేపట్టాలని, "ప్రాజెక్టులు నిర్మించడం వాస్తవానికి సాగునీటి కాలువలు లేకపోతే ప్రయోజనం ఉండదు" అని ఆయన చెప్పారు.

గోదావరి నావిగేషన్, విద్యాసంస్థలు: ప్రణాళికలు ముందుకు

గోదావరి నది పరివాహక ప్రాంతంలో రవాణా అవకాశాలపై కూడా అధ్యయనం చేయాలని డిప్యూటీ సీఎం చెప్పారు. "ఈ అంశాన్ని ముఖ్యమంత్రి మరియు కేబినెట్ సభ్యుల ముందుకు తీసుకువెళ్లి తగిన చర్యలు తీసుకుంటాం" అని ఆయన తెలిపారు.

అలాగే, అన్ని వర్గాల పిల్లలకు ఉచితంగా ప్రపంచ స్థాయి విద్య అందించేందుకు "యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్" నిర్మించేందుకు ముందుకు పోతున్నట్లు వెల్లడించారు. "మొదటి దశలో 104 నియోజకవర్గాలలో పాఠశాల నిర్మాణాలకు అనుమతులు ఇచ్చి టెండర్ల ప్రక్రియ ప్రారంభిస్తాము" అని డిప్యూటీ సీఎం తెలిపారు.

రాష్ట్ర అభివృద్ధి పథం: కేంద్ర సహకారం అవసరం

అంతేకాకుండా, ఆయన కేంద్రం నుంచి రావాల్సిన నిధులను పర్యవేక్షించేందుకు ఢిల్లీలో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు. "రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర మంత్రులతో సమన్వయాన్ని కొనసాగిస్తున్నాం" అని ఆయన చెప్పారు.

ఈ సమయంలో, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రజా ప్రభుత్వం ఆర్థిక, సామాజిక మరియు భౌతిక మౌలిక వసతుల అభివృద్ధిలో చేపట్టిన కీలక ప్రాజెక్టులు, పథకాలు, మరియు సమగ్ర అభివృద్ధి ప్రణాళికలను హైలైట్ చేశారు.

## పాక్ ఉగ్ర కుట్రలను ప్రపంచ దేశాలకు వివరించేందుకు ఎంపీల బృందం..

మొదటి పేజీ తరువాయి

ఈ క్రమంలో రాహుల్ గాంధీ నాలుగు పేర్లు ప్రతిపాదించారు. వారిలో కేంద్ర మాజీ మంత్రి ఆనంద్ శర్మ, రాజ్యసభ ఎంపీ డాక్టర్ సయ్యద్ నజీర్ హుస్సేన్, లోక్ సభ ఎంపీ రాజా బ్రార్, గౌరవ్ గొగొయ్ ఉన్నారని.. కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. కాంగ్రెస్ పంపిన జాబితాలో శశి థరూర్ పేరు లేకపోయినా..ఇవాళ కేంద్రం విడుదల చేసిన తుది జాబితాలో కాంగ్రెస్ నుంచి శశి థరూర్ పేరు మాత్రమే ఉండటం ఆసక్తికరంగా మారింది.

అఖిలపక్ష బృందాల జాబితాలో తనకు స్థానం కల్పించడంపై స్పందించిన శశి థరూర్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.. ఇటీవలి పరిణామాలపై దేశం విధానాన్ని వివిధ దేశాలకు వివరించేందుకు వెళ్తున్న బృందానికి నాయకత్వం వహించడం గౌరవంగా భావిస్తున్నానని... దేశ ప్రయోజనాలతో ముడిపడిన సందర్భాల్లో అక్కడ నా అవసరం ఉంటే. నేను అందుబాటులో ఉంటా. జైహింద్.. అంటూ ట్వీట్ చేశారు శశి థరూర్. ఈ జాబితాలో శశి థరూర్ సహా రవిశంకర్ ప్రసాద్ (బిజెపి), సంజయ్ కుమార్ ఝా (జేడీయూ), బైజయంత్ పాండా (బిజెపి), కనిమొళి కరుణానిధి (డీఎంకే), సుప్రియా సూలే (ఎన్ సీపీ ), శ్రీకాంత్ ఏక్నాథ్ షిండే (శివసేన) లకు చోటు దక్కింది.

## ఉగ్ర కుట్రలకు ప్రతిఫలం ఏంటో పాకిస్తాన్ చూసింది..

మొదటి పేజీ తరువాయి

ఇక, నరేంద్ర మోడీ పాలనలో భారత జాతి ప్రపంచంలో తలెత్తుకొని తిరుగుతుంది అని ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా దేశం అభివృద్ధి చెందుతోంది.. ఉగ్ర కుట్రలకు ప్రతిఫలం ఏంటో పాకిస్తాన్ చూసింది.. మా దేశ సమగ్రతను దెబ్బ తీసే ప్రయత్నం చేస్తే ఎవ్వరిని వదిలి పెట్టే ప్రసక్తే లేదని సంకేతాలు పాకిస్తాన్ కు ఇచ్చామని ఆయన పేర్కొన్నారు. మా జాతీ కోసం, మా సార్వభౌమత్వ రక్షణ కోసం ఒక అడుగు కాదు నాలుగు అడుగులు వెనుకకు వేస్తాం అన్నారు. ఉగ్ర కుట్రలను ఉపేక్షించేది లేదు.. పహల్గమ్ మృత వీరులకు ఘన నివాళులు అర్పిస్తున్నామని ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు.

## బతిమిలాడేందుకే హరీశ్ ఇంటికి కేటీఆర్..

### ఆది శ్రీనివాస్ సంచలన వ్యాఖ్యలు

రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం ప్రతిదాన్ని రాజకీయం చేయడమే పనిగా పెట్టుకుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. అధికారంలో ఉండగా ఉద్యోగుల సమస్యలు ఏనాడు పట్టించుకోని బీఆర్ఎస్ పార్టీకి అధికారం దూరం కాగానే అధికారుల సమస్యలు గుర్తుకు వచ్చాయా ఎద్దేవా చేశారు. ఇవాళ హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడిన ఆది శ్రీనివాస్.. ఉద్యోగ సంఘాల మాజీ నేతలతో కేటీఆర్ , హరీశ్ రావు భేటీపై స్పందించారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి పరిష్కరిస్తుంటే హరీశ్ రావు, కేటీఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యోగులను రెచ్చగొడ్డం వారిలో చీలిక తీసుకువచ్చే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం సుముఖంగా ఉందని ఐఏఎస్ అధికారులతో కమిటీని సైతం ఏర్పాటు చేసిన తర్వాత కూడా ప్రతిపక్షానికి ఈ ఆందోళన దేనికని నిలదీశారు. గతంలో ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె చేసినప్పుడు కేసీఆర్ ఎలా వ్యవహరించారో గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. ఆనాడు కేసీఆర్ వైఖరి వల్ల 45 మందికి పైగా ఆర్టీసీ కార్మికులు ప్రాణాలు కోల్పోయారన్నారు. ఆనాడు ఈ ఉద్యోగ సంఘాల మాజీ నేతలు ఎందుకు పెదవి విప్పలేదని ప్రశ్నించారు.

హరీశ్ రావును బతిమిలాడేందుకే..

హరీశ్ రావు బీఆర్ఎస్ ను వీడనున్నారని వార్తలు వస్తున్నాయని హరీశ్ రావును బ్రతిమిలాడేందుకే కేటీఆర్ ఆయన ఇంటికి వెళ్లారనే ప్రచారం జరుగుతోందన్నారు. హరీశ్ రావు, కేటీఆర్ వ్యవహారం బీఆర్ఎస్ పార్టీకి చెందిన విషయం, అది మాకు అవసరం లేదన్నారు. అధికారంలో ఉండగా బీఆర్ఎస్ పార్టీలో ఆ నలుగురే కనిపించారని ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నా ఆ నలుగురే కనిపిస్తున్నారని విమర్శించారు. దుష్ప్రచారాలతో ప్రభుత్వ ఉద్యోగులను తప్పుదోవ పట్టించవద్దని బీఆర్ఎస్ నేతలకు చెబుతున్నానన్నారు. శాసనసభ్యత్వం పోతుందేమనని అసెంబ్లీకి రావడం బయట అడపాదడపా మాట్లాడటం తప్ప కేసీఆర్ చేసే కార్యక్రమాలు ఏమీ లేవన్నారు. ప్రజలు ఇప్పటికే ఆ పార్టీని జీరోకు పరిమితం చేశారని వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి ఆ పార్టీ పరిస్థితి ఎలా ఉండబోతున్నదనేది అగమ్యగోచరంగా మారిందన్నారు.


## మే నెలాఖరులో లేదా జూన్ మొదటి వారంలో మంత్రి వర్గ విస్తరణ

సీఎం మార్పు ప్రతి పక్షాల తప్పుడు ప్రచారమన్నారు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్. మే నెలాఖరులో లేదా జూన్ మొదటి వారంలో మంత్రి వర్గ విస్తరణ ఉండే అవకాశం ఉందన్నారు. పలు సమీకరణాల వల్లే మంత్రి వర్గ విస్తరణలో జాప్యం జరుగుతోందన్నారు. మంత్రులు అందరం కలిసే ఉన్నామని.. కావాలనే కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. ప్రజలకు ఉన్న అవసరాలు తీర్చడమే తమ ముందున్న లక్ష్యమన్నారు. మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు వక్రీకరించారని చెప్పారు మహేష్ కుమార్ గౌడ్. . సోషల్ మీడియా లో తప్పుడు ప్రచారం చేసిన వారిపై సైబర్ క్రైమ్ లో కేసు పెడతామన్నారు. సోషల్ మీడియా అసత్య ప్రచారాలపై మధ్య ప్రదేశ్ విధానం అమలు చేస్తామని చెప్పారు. మే 26 , 27 తేదీల్లో పీసీసీ కార్యవర్గం ఖరారయ్యే అవకాశం ఉందని తెలిపారు. బీఆర్ఎస్ మూడు ముక్కలాట నడుస్తుందన్నారు. మహిళా కాంగ్రెస్ ఆందోళన సర్వ సాధారణమన్నారు. మహిళలకు కాంగ్రెస్ లో ఉన్నంత ప్రాధాన్యత మరే పార్టీలో లేదన్నారు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్.సీఎం రేవంత్ రెడ్డి వల్లే మంత్రి వర్గ విస్తరణ ఆగిందని బీజేపీ నేతలు విమర్శిస్తున్నారు. అలాగే రాష్ట్రంలో సీఎం మార్పు ఖాయమంటూ ఇటీవల బీజేపీ,బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. ఈ క్రమంలో పీసీసీ చీఫ్ మహేశ్ ఈ వ్యాఖ్యలను ఖండించారు.

## నేను కూడా సీమ బిడ్డనే.. ఫ్యాక్షన్‌ను కూకటివేళ్లతో పెకిలించా..

### - సీఎం నారా చంద్రబాబు నాయుడు

నేను కూడా రాయలసీమ బిడ్డనే.. రాయలసీమలో ఫ్యాక్టన్ ఉండేది.. ఫ్యాక్షన్ ను కూకటివేళ్లతో పెకిలించాను అన్నారు సీఎం నారా చంద్రబాబు నాయుడు.. కర్నూలు జిల్లాలో పర్యటించిన ఆయన.. కేంద్రీయ విద్యాలయ సమీపంలో ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొన్నారు.. ప్రజా వేదికలో పీ4 విధానంలో భాగంగా బంగారు కుటుంబాలు, మార్గదర్శులతో ముఖాముఖి నిర్వహించారు.. డ్రోన్, స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర తదితర స్టాళ్లను పరిశీలించారు.. ఆ తర్వాత సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. గతంలో ఐదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు కనీసం రోడ్లు గుంతలు కూడా పూడ్చలేదని దుయ్యబట్టారు.. ఫ్యాక్షన్ తో గ్రామాలు నిర్వీర్యమై ఎగతాలిగా సినిమాలు తీసేవాళ్లు.. రాయలసీమలో ఎక్కడ లేని విధంగా 4 విమానాశ్రయాలు ఉన్నాయి.. గ్రీన్ ఎనర్జీ హబ్ గా రాయలసీమను తీర్చిదిద్దుతాం అని ప్రకటించారు.. ఓర్వకల్, కొప్పర్తి మౌలిక వసతులతో పారిశ్రామిక వాడలు ఏర్పాటు.. రాబోయే రోజుల్లో పోలవరం నుంచి బనకచర్ల పూర్తి చేస్తే గేమ్ చెంజర్ అవుతుంది.. ప్రతి ఎకరాకు నీరు అందించవచ్చు అని వెల్లడించారు.



నన్ను శాస్వితంగా గుర్తు పెట్టుకునేట్టుగా మీకు అండగా ఉంటాను అన్నారు సీఎం చంద్రబాబు.. 4.75 లక్షల కోట్లతో పెట్టుబడులు వస్తున్నాయి.. 4 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి.. ఓర్వకల్ కి రైలు మార్గం నిర్మిస్తాం అని ప్రకటించారు.. కల్లూరులోని 16 డివిజన్లలో నీటి సమస్య లేకుండా చేస్తాం.. ఇంటింటికి నీటి కుళాయిలు ఇస్తాం.. కల్లూరులో 16 కోట్లు 16 డివిజన్లలో అభివృద్ధికి ఖర్చు చేస్తాం.. సఫా కాలేజి నుంచి కర్నూలు సిటీ లోకి నాలుగు లేన్ల రోడ్డు నిర్మిస్తాం అన్నారు.. ఇక, అనంతపురం జిల్లాలో భూగర్భ జలాలు పెరిగాయని గుర్తుచేశారు.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, అబ్దుల్ కలాం అందరికి ఆదర్శం.. పేద కుటుంబంలో పుట్టి ఉన్నతస్థాయికి ఎదిగారు.. వారిని ఆదర్శంగా తీసుకుని ముందుకుసాగాలన్నారు.. పీ4 కార్యక్రమం లో పేదవారు బంగారు కుటుంబాలుగా మారుస్తాం.. మార్గదర్శకులు పేదలను ఉన్నత స్థాయికి చేరేలా సహకరిస్తారు.. 2029కి జీరో పావర్టీ సాధిస్తాం అనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు సీఎం చంద్రబాబు నాయుడు..

ప్రతి 3వ శనివారం ప్రతి ఆఫీస్‌లో ఏ పని చేయకుండా ఆఫీస్ వాతావరణం శుభ్రం చేసుకోండి.. మంచి ఆలోచనలు చేయండి అని పిలుపునిచ్చారు సీఎం చంద్రబాబు.. వచ్చే నెల విశాఖలో అంతర్జాతీయ యోగాడేకి ప్రధాని మోడీ వస్తున్నారని తెలిపారు. ఇక, ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి, ఆధునిక ప్రపంచంలో కొత్త కొత్త రోగాలు వస్తున్నాయి.. సెల్ ఫోన్లు గంటల తరబడి చూస్తున్నారు.. ఆరోగ్యం చెడిపోతుంది అని హెచ్చరించారు. ప్రతి రోజు అరగంట యోగ చేస్తే అన్ని రోగాలు పటాపంచాలవుతాయి.. ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకు యోగా మాసంగా నిర్వహిస్తామని తెలిపారు.. ఇక, ప్రపంచంలో ఏదీ వృథా కాదు.. ప్రతి ఒక్కటీ ఉపయోగపడుతుంది.. 90 శాతం చెత్త ఎనర్జీగా తయారు చేయవచ్చు అన్నారు. ఓర్వకల్ మండలంలో పాలకోవ తయారు చేస్తూ ప్రసిద్ధి చెందారు.. ఈ ఏడాది లక్షమంది మహిళలను పారిశ్రామిక వేత్తలను తయారు చేస్తాం.. ఇళ్లలో వచ్చే తడి చెత్తను కంపోస్టు తయారు చేసేలా పొదుపు మహిళలు చైతన్యం చేయాలి.. తడి చెత్తను సేకరించి కంపోస్టుగా తయారు చేసి రైతులకు ఇవ్వాలి.. పొడి చెత్తను ఫాక్టరీలకు పంపుతాం అన్నారు.

డ్వాక్రా సంఘాలంటే రాజకీయనాయకులు కూడా భయవుడే పరిస్థితి వచ్చిందన్నారు సీఎం చంద్రబాబు.. డ్వాక్రా సంఘాలు ప్రపంచానికే చాటి చెప్పారన్నారు. జపాన్ లో ఎక్కడా రోడ్డులో చెత్త కనిపించదు.. రోడ్డు మీద పేపర్ కనిపిస్తే తీసుకువెళ్లి డస్ట్ బిన్ లో వేస్తారని తెలిపారు.. పల్లెల్లో చెరువులను పునరుద్ధరించేందుకు పల్లె పుష్కరిణి కార్యక్రమం అమలు చేస్తాం.. దీపం-2 కింద 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం.. మెగా డీఎస్సీ తో 16500 టీచర్ ఉద్యోగాలు ఇస్తున్నాం అని వెల్లడించారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు..

## వారిని ఇబ్బందులు పెట్టొద్దు..

### అధికారులకు మంత్రి సీతక్క క్లాస్

ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులు చాలా ఇబ్బందులు పడుతున్నారని మంత్రి సీతక్క అన్నారు. గిరిజనుల సమస్యలను పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. శనివారం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ములుగు నియోజకవర్గానికి సంబంధించి ఏజెన్సీ ప్రాంతాల్లో నూతన రోడ్లు, ప్రభుత్వ భవనాల నిర్మాణం, పెండింగ్ పనులు, పనుల పురోగతిపై మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పీసీసీఎఫ్ డాక్టర్ జి.అపర్ణ, ములుగు, మహబూబాబాద్ డీఎఫ్ఓలు, ఐటీడీఏ ఇంజనీర్లు, అధికారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

అటవీ చట్టాలు, అభయారణ్య చట్టాలకు లోబడి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గుడులు, బడులు, ఆస్పత్రులు, కనీస మౌలిక సదుపాయాల కల్పనకు ఆర్వోఎఫ్ఆర్ చట్టం అడ్డుకాదని మంత్రి సీతక్క గుర్తు చేశారు. అందుకే అటవీ అభయారణ్య చట్టాలను సమన్వయం చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఏజెన్సీ ఏరియాల్లో దేవాదుల వంటి ప్రాజెక్టులు నిర్మించినప్పుడు, తరతరాలుగా అడవుల్లో నివసిస్తున్న ప్రజల అవసరం మేరకు రోడ్లు నిర్మించడంలో అభ్యంతరాలు ఎందుకని అటవీ శాఖ అధికారులను మంత్రి సీతక్క ప్రశ్నించారు.

దుబ్బగూడం, కొండపర్తి వంటి గ్రామాలకు రహదారులు లేకపోవడం వల్ల కనీసం అంబులెన్స్ వెళ్లే పరిస్థితి లేదని మంత్రి సీతక్క చెప్పారు. అందుకే నిబంధనల పేరుతో ప్రజలను ఇబ్బందులు పెట్టవద్దని మంత్రి సీతక్క సూచించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా పనులు చేపట్టేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని మంత్రి సీతక్క గుర్తు చేశారు. అటవీశాఖ అధికారులు, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం, ఐటీడీఏ అధికారులు ప్రత్యేకంగా చొరవ తీసుకొని కనీస రహదారి సదుపాయాలు కల్పించాలని మంత్రి సీతక్క సూచించారు.

మంత్రి సీతక్క ఆదేశాలతో కనీస రహదారుల నిర్మాణానికి ఎలాంటి ఆటంకాలు కల్పించబోమని అటవీ అధికారులు చెప్పారు. అటవీ, అభయారణ్య చట్టాలు నిబంధనలకు అనుగుణంగా రోడ్లు, కల్వర్టులు, లోకాజ్ వేల నిర్మాణానికి ప్రత్యామ్నాయ మార్గం చూస్తామని పీసీసీఎఫ్, అటవీ శాఖ అధికారులు, డీఎఫ్ఓలు హామీ ఇచ్చారు. తారు, సిమెంట్ రోడ్ల నిర్మాణానికి అటవీ అభయారణ్య చట్టాలు అంగీకరించని పక్షంలో పటిష్టంగా ఉండేలా గ్రావెల్, మట్టి రోడ్ల నిర్మాణాలను చేపడతామని అటవీశాఖ అధికారులు చెప్పారు. ములుగు నియోజకవర్గ ఏజెన్సీలో పెండింగ్ పనుల జాబితాను అటవీ శాఖ అధికారులకు అందించి.. ఆర్ అండ్ బీ ఇంజనీరింగ్ విభాగంతో చర్చించి పనులు త్వరగా పూర్తి చేయాలని మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు.

## "నాకు సరైన క్రెడిట్ ఇవ్వలేదు.." కాల్పుల విరమణపై మరోసారి స్పందించిన ట్రంప్

భారతదేశం, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణలో తన పరిపాలనా వ్యవస్థ ముఖ్యమైన పాత్ర పోషించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పునరుద్ఘాటించారు. భారత్, పాకిస్థాన్ మధ్య అణు యుద్ధం లాంటి పరిస్థితిని నివారించడంలో అమెరికా పెద్ద దౌత్య విజయాన్ని సాధించిందని చెప్పారు. అయితే ఈ అంశంలో తనకు సరైన క్రెడిట్ ఇవ్వలేదని ట్రంప్ అన్నారు. శనివారం స్టార్ గ్రూపునకు చెందిన ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో డొనాల్డ్ ట్రంప్ మాట్లాడారు. "భారతదేశం, పాకిస్థాన్ మధ్య తీవ్ర ద్వేషం ఉంది. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తత ఎంతగా పెరిగిందంటే.. తదుపరి దశ అణ్వాయుధ దాడి అయ్యేది. నేను భారతదేశం, పాకిస్థాన్ లతో మాట్లాడినప్పుడు.. ఇరు దేశాలు 'టైట్ ఫర్ టాట్' అంటే ఒకరినొకరు తీవ్రంగా దాడి చేసుకుంటున్నారు. ఇరు దేశాలు చాలా కోపంగా ఉన్నాయని భావించాను. ఇవి చిన్న దేశాలు కావు, రెండూ అణుశక్తి సంపన్న దేశాలు. మధ్య కాల్పుల విరమణలో మా పరిపాలనా వ్యవస్థ ముఖ్యమైన పాత్ర పోషించింది. కానీ నాకు ఆ క్రెడిట్ దక్కలేదు." అని ట్రంప్ పేర్కొన్నారు.

కాగా.. ట్రంప్ గల్ఫ్‌లో నాలుగు రోజుల పర్యటన ముగించుకుని వాషింగ్టన్‌కు ప్రయాణమవుతున్న శుక్రవారం ఎయిర్‌ఫోర్స్ వన్ విమానంలో విలేకరులతో ముచ్చటించారు. భారత్, పాక్ మధ్య కోపతాపాల స్థాయి మంచిది కాదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. రెండు దేశాల కాల్పుల విరమణకు మధ్యవర్తిత్వం నడపడం పెద్ద విజయమని అభివర్ణించారు. మధ్యవర్తిత్వం నడిపినట్లు ఆయన చెప్పడం గత వారంరోజుల్లో ఇది ఏడోసారి. అల్-ఉదైద్ వైమానిక స్థావరంలో అమెరికా సైనిక సిబ్బందిని ఉద్దేశించి కూడా మాట్లాడారు. కాల్పుల విరమణ కొనసాగుతుందని ఆశిస్తున్నానని చెప్పారు. "నేనే చేశానని చెప్పుకోవాలనుకోవడం లేదు. కానీ భారత్, పాకిస్థాన్ మధ్య గతవారం తలెత్తిన సమస్య తీవ్రతరం కాకుండా సద్దుమణగడానికి సాయం చేశాను. ఎన్నేళ్లు ఈ సమస్యపై పోరాటం చేస్తారు? నేను ఏ సమస్యనైనా పరిష్కరించగలను. వారిని కలిపి ఆ సమస్యను పరిష్కరిస్తాను" అని అన్నారు. ఈ ప్రకటన తర్వాత తాజాగా తనకు క్రెడిట్ రాలేదని చెప్పడం గమనార్హం.

## మానవాళికి పాకిస్థాన్ ప్రమాదకరంగా మారింది : ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ

మొదటి పేజీ తరువాయి

పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు ఎలా అమాయకుల్ని చంపుతున్నారన్న విషయాన్ని ప్రపంచానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. పాక్ ఉగ్రవాదానికి భారత్ బాధిత దేశంగా నిలిచిందని, ఇప్పటి వరకు తమాషా చూశామని, జియా ఉల్ హక్ కాలం నుంచి ప్రజల్ని చంపేశారన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే దౌత్యపరమైన అంశాలను తనకు ఇంకా వెల్లడించలేదన్నారు.

ఇస్లామిక్ దేశమని చెప్పుకుంటున్న పాకిస్థాన్ తన చర్యల్ని మానుకోవాలన్నారు. భారత్‌లో సుమారు 20 కోట్ల మంది ముస్లింలు జీవిస్తున్నారని, ఈ విషయాన్ని కూడా ప్రపంచ దేశాలకు తెలియజేయాలన్నారు. ఇండియాను దెబ్బతీసి, మతఘర్షణలు రాజేసి, దేశ ఆర్థిక వృద్ధిని అడ్డుకోవాలని పాకిస్థాన్ భావిస్తున్నట్లు ఓవైసీ తెలిపారు. వాళ్లు తమాషా చేస్తున్నారని, వాళ్లు ఇలాంటి పనులు ఆపబోరని, కానీ పెహల్గామ్ దాడితో భారత్ తన సహనం కోల్పోయిందని ఓవైసీ అన్నారు.

ఉగ్రవాదులకు ఆయుధాలు ఇవ్వడం, శిక్షణ ఇవ్వడం, ఫైనాన్సింగ్ ద్వారా పాకిస్థాన్ మానవాళికి ప్రమాదంగా మారినట్లు ఓవైసీ తెలిపారు.

## అవును.. మాపై దాడులు జరిగాయి- పాక్ ప్రధాని

పహెల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్ ' చేపట్టింది. దాయాదిపై భారత సాయుధ దళాలు విరుచుకుపడ్డాయి. మిస్సైల్స్ లో కీలక వైమానిక స్థావరాలను ధ్వంసం చేశాయి. అయితే, ఈ నష్టంపై ఇప్పటివరకు పెదవి విప్పని పాక్ ఇప్పుడు స్పందించింది. పాక్ పై దాడులు జరిగినట్లు అంగీకరించింది. భారత క్షిపణుల దెబ్బ తమకు తగిలిందని స్వయంగా ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ధ్రువీకరించారు. శుక్రవారం రాత్రి జరిగిన ఓ కార్యక్రమంలో ఈ విషయంపై షెహబాజ్ మాట్లాడారు. మే 9-10 మధ్య రాత్రి సమయంలో రావిల్పిండిలోని నూర్ ఖాన్ సహా ఇతర వైమానిక స్థావరాలపై భారత్ దాడి చేసినట్లు పాక్ ప్రధాని అంగీకరించారు. ఆయన మాట్లాడుతూ.." ఆ రోజు ఉదయాన్నే ప్రార్థనలు పూర్తయ్యాక ఈత కొట్టేందుకు వెళ్లా. నా సెక్యూర్డ్ ఫోన్ మాత్రమే తీసుకెళ్లా. రెండు సార్లు మోగింది. ఆర్మీ చీఫ్ జనరల్ ఆసిమ్ మునీర్ లైన్‌లో ఉన్నారు. ఫోన్ ఎత్తగానే భారత్ దాడులు చేస్తున్న విషయాన్ని చెప్పారు. వాటిని ఎదుర్కొనేందుకు వైమానిక దళం స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో పాటు చైనా యుద్ధ విమానాలను కూడా వాడుతోందని మునీర్ తెలిపారు" అంటూ షెహబాజ్ వివరించారు. అయితే, భారత్‌పై పాక్ ప్రయోగించిన మిస్సైల్స్, డ్రోన్లు కూలిపోయిన విషయాన్ని మాత్రం ఆయన చెప్పకపోవడం గమనార్హం. మరోవైపు, షెహబాజ్ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.

ఆపరేషన్ సిందూర్..

ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్ పై పాక్ దాడులు చేపట్టింది. సైనిక స్థావరాలు, పౌర నివాసాలను లక్ష్యంగా చేసుకుని పాక్ దాడి చేసింది. దీంతో న్యూఢిల్లీ ప్రతిదాడికి దిగింది. అత్యంత కచ్చితత్వంతో పాక్‌లోని దాదాపు డజను సైనిక స్థావరాలను భారత్ ధ్వంసం చేసింది. ఇందులో ఆ దేశానికి అత్యంత కీలకమైన పాక్ ఆర్మీ హెడ్‌క్వార్టర్స్ ఉన్న చక్లాలలోని నూర్‌ఖాన్ ఎయిర్‌బేస్‌తో పాటు సర్గొదా, భోలారీ వైమానిక స్థావరాలున్నాయి. అయితే, దాడుల్లో ఇవి ధ్వంసమైన తీరు శాటిలైట్ పిక్చర్స్ తో బయటకొచ్చింది.

# రామయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

-దాసరి తిరుమలేష్.



మోత్కూర్ 17మే (క్రాంతి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని 6వ వార్డ్ ఇందిరానగర్ కాలానికి చెందిన పందుల రామయ్య గత 45 సంవత్సరాలుగా మోత్కూర్ పట్టణ కేంద్రంలో చెప్పులు కుట్టుకుంటూ జీవనం సాగిస్తున్నాడు ఇతనిపై అనేక పత్రిక లల్లో అనేక కథనాలు కూడా రాసారు గత ప్రభుత్వం లో తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్ రామయ్య భార్య చెంద్రమ్మ గారి పేరున గృహ లక్ష్మి పతకంలో ఇళ్ళు మంజూరు చేసి ప్రొసీడింగ్ కాఫీ నీ మధుర మీనాక్షి పంక్షన్ హాల్లో అందచేశారు నిరుపేద కుటుంబానికి చెందిన రామయ్య చిన్న కుమారుడి మానసిక పరిస్థితి బాగాలేనందున చిన్న కుమారుడితోపాటు అతని భార్య ఇద్దరు కుమారులను మరియు రామయ్య మరో నడిపి కుమారుడి మానసిక స్థితి కూడా సరిగా లేనందున వారే పోషించే వారు కనీసం ఇళ్ళు కూడా సరిగ లేక గుడిసెలో నివాసం ఉంటున్న పందుల రామయ్య గారు అనారోగ్యంతో నిన్న రాత్రి మృతి చెందగా నేడు వారి మృతదేహనికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించిన యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సి, ఎస్టీ విజిలెన్స్ అండ్ మనిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ మాట్లాడుతూ ప్రభుత్వాన్ని తుంగతుర్తి నియోజకవర్గ శాసన సభ్యులు మందుల సామెల్ గారిని ఇందిరమ్మ ఇండ్లల్లో ఈ కటిక నిరుపేద పందుల రామయ్య కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చెయ్యాలని విజ్ఞప్తి చేశారు వారితోపాటు ఈ కార్యక్రమం లో జిట్ట సోమయ్య, దాసరి కనుకయ్య, కందుకూరి సాయిలు, జిట్ట చింత్తయ్య, కందుకూరి యాకులు, గడ్డం స్వామి, దాసరి నవీన్ కుమార్, కందుకూరి సురేందర్, కందుకూరి ప్రశాంత్, పందుల సురేష్, భూశిపాక మల్లయ్య, కందుకూరి నర్సయ్య తదితరులు గ్రామస్తులు ఉన్నారు.

# ఇక్కడ అన్ని వనరులు ఉన్నాయి

**అభివృద్ధికి సహకరించండి**
**ఎంఎల్ఏ కూనంనేని**



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,17 మే (క్రాంతి న్యూస్ ):ఇది గిరిజన జిల్లా, ఇక్కడ అన్ని రకాల వనరులు ఉన్నాయి, ప్రభుత్వ పెద్దలు దృష్టి సారించి అభివృద్ధికి సహకరించాలని శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటన సందర్భంగా ఐడిఓసిలో జరిగిన కార్యక్రమంలో ఎంఎల్ ఏ మాట్లాడారు. గిరిజన జిల్లా కొత్తగూడెంలో నదీ జలాలలో పాటు, బొగ్గుగనులు, ఇతర వనరులు పుష్కలంగా ఉన్నాయని, వీటిని ఆధారంగా చేసుకుని జిల్లా సమగ్రాభివృద్ధికి సహకరించాలన్నారు. గోదావరి నదీ జలాలను మళ్లించేందుకు చేపట్టిన సీతారామ ప్రాజెక్టు ద్వారా జిల్లాలోని ప్రతీ ఎకరాకు నీరదించాలని కోరారు. కొత్తగూడెం కేంద్రంలో 800 మెగా వాట్ల విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఎన్ఎండిసికి ఉత్పత్తి ఆగి చివరి దశకు చేరుకుందని, కేంద్ర ప్రభుత్వంతో చర్చించి దాని పునర్జీవానికి సహకారం అందించాలని, ఎన్ఎండిసికి చెందిన 500 ఎకరాల భూమి ఉందని, ఉత్పత్తి ప్రారంభించాలని అన్నారు. దీనితో మరింత అభివృద్ధిచేసేందుకు వీలుంటుందన్నారు. పాండురంగాపురం నుండి భద్రాచలం వరకు రైలు మార్గాన్ని పొడిగించాలని, తద్వారా రామాలయానికి వచ్చే భక్తులకు ప్రయాణ సదుపాయం ఏర్పడుతుందని, బిపిఎల్, కేటిపిఎస్, ఎన్ఎండిసి వంటి సంస్థల ఉన్నందున వారి ప్రయాణాలు కూడా సులభతరం అవుతాయని చెప్పారు. నిర్మించతలపెట్టిన ఎయిర్ పోర్టుకు సాంకేతిక సమస్య తలెత్తిందని, రన్ వే దిశమార్చి నిర్మిస్తే ఇక్కడ విమానాశ్రయం ఏర్పడుతుందని, దీని ద్వారా జిల్లా మరింత పారిశ్రామికాభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. పాల్వంచకు చెందిన సర్వే నెంబర్లు 999, 888 సమస్య పరిష్కరించాలని, అభివృద్ధికి అవి ఆటంకంగా మారాయని, తద్వారా రిజిష్ట్రేన్లు అవుతాయని, కొనేందుకు అమ్మేందుకు ఇబ్బంది ఉండదని, ప్రజలు సువులుగా కొనుగోలు చేసుకుంటారని చెప్పారు. ఆర్టిజెన్సీ, కాంట్రాక్ట్ కార్మికులు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాన్నారు. దీంతో స్పందించిన భట్టి 15 రోజుల్లో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్రి కేంద్రానికి సంబంధించి ఫీజిబులిటీ రిపోర్టుకు పంపామని మళ్లీ 15 రోజుల్లో వచ్చి ఇక్కడి ప్రజలకు శుభవార్త చెబుతామని బదులిచ్చారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాలను కూనంనేని సమక్షంలో పలువురు భట్టికి అందజేశారు.

# సమస్యలపై సీపీఐ (ఎం) సమరం

**ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట ధర్నా**
**భారీగా హాజరైన ప్రజలు.. వేలాదిగా దరఖాస్తుల సమర్పణ**
**మూడు గంటల పాటు ధర్నా శిబిరం నుంచి కదలని బాధితులు**
**సంక్షేమం, అభివృద్ధి ఫలాల కోసం డిమాండ్**
**కార్పొరేషన్ అధికారులకు సీపీఐ (ఎం) డివిజన్ కమిటీ విజ్ఞప్తి**
**సమస్యలు పరిష్కరించేంత వరకూ పోరాటం : పోతినేని**
**పారదర్శకంగా పథకాలు వర్తించాలి: నున్నా నాగేశ్వరరావు**



ఖమ్మం,17 మే (క్రాంతి న్యూస్ ): సీపీఐ (ఎం) ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట శనివారం చేపట్టిన ధర్నా వేలాదిగా జనం పోటెత్తారు. సమస్యలు పరిష్కరించాలని ఎర్ర జెండాలు, ఫ్లకార్డులతో వివిధ పథకాల దరఖాస్తుదారులు సుమారు రెండువేల మందికి పైగా కార్పొరేషన్ కార్యాలయం ఎదుట బైఠాయించారు. మొత్తం 26 కు పైగా సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన ఈ ధర్నాలో ప్రధానంగా అర్హులకు ఇండ్ల స్థలాలు, రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం (రూ.5 లక్షల లబ్ధి) వర్తింపు, కొత్త రేషన్ కార్డులు, రేషన్ కార్డుల్లో సవరింపు, కొత్త పింఛన్లు, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ. 2,500, మున్నేరు ఆర్సీసీ వాల్ నిర్మాణం వేగవంతం చేయటంతో పాటు నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం పరిహారం చెల్లింపు, పలు కాలనీల్లో అంతర్గత రోడ్ల నిర్మాణం, రోడ్ల వెడల్పు, డ్రెయినేజీల నిర్మాణం, పారిశుద్ధ్య చర్యల్లో మెరుగుదల, డంపింగ్ యార్డ్ తరలింపు, ఆరు గ్యారెంటీలు అమలు చేయాలనే పలు డిమాండ్లను అధికారుల ముందు ఉంచారు. దాదాపు మూడు గంటల పాటు ఈ ధర్నా కొనసాగినా... కార్పొరేషన్ అధికారులకు వినతి పత్రం ఇచ్చేంత వరకూ ఏ ఒక్కరూ కదలకపోవడం గమనార్హం. చివరకు నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ షఫీవుల్లాఖాన్ వచ్చి దరఖాస్తులు తీసుకోవటంతో పాటు సీపీఐ (ఎం) చేసిన సర్వేలో వెలుగు చూసిన సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అక్కడక్కడా పోలీసులు జనానికి ఆటంకాలు కలిగించినా వేలాదిగా తరలిరావడం చర్చనీయాంశంగా మారింది. సమస్యల తీవ్రతకు భారీగా తరలివచ్చిన జనమే నిదర్శనం అని సీపీఐ (ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రం అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వం వ్యాఖ్యానించింది.

**పోరాటాలతోనే సమస్యల పరిష్కారం: పోతినేని సుదర్శన్**

ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, వివిధ పథకాల కోసం దరఖాస్తులు పెట్టడంతోనే ప్రభుత్వం కదలదని, పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో 10 ఏళ్లు సాగదీసిందని... ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి స్థలాల కోసం అదే ధోరణి అవలంబిస్తోందని ఆరోపించారు. యర్రా శ్రీకాంత్, యర్రా శ్రీను, తదితరుల నాయకత్వంలో సీపీఐ (ఎం) చేసిన పోరాట ఫలితంగానే అనేక కాలనీలు ఆవిర్భవించాయన్నారు. అగ్రహారం కాలనీ మొదలు దానవాయిగూడెం కాలనీ వరకు.. శివాయిగూడెం దాకా సీపీఐ (ఎం) పోరాట ఫలితంగా ఏర్పాటు అయినవేనని గుర్తు చేశారు. పోరాడందే ప్రభుత్వాలు స్థలాలు ఇవ్వవు, పథకాలు అమలు చేయవని అన్నారు. పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయి అన్నారు.

**గత ప్రభుత్వాన్ని తిట్టడం కాదు.. ఆరు గ్యారంటీలు అమలు చేయాలి : నున్నా నాగేశ్వరరావు**

గత ప్రభుత్వాన్ని తిట్టుకుంటూ పోతే సమస్యలు పరిష్కారం కావని, ఫోర్టు సిటీ, మూసీ సుందరీకరణ, అందాల పోటీలకు ఉన్న డబ్బులు ఆరు గ్యారెంటీలు అమలు చేయడానికి లేవా? అని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నున్నా నాగేశ్వరరావు ప్రశ్నించారు. రెండు రోడ్లు... నాలుగు లైట్లు పెట్టి ఖమ్మాన్ని గొప్పగా అభివృద్ధి చేశామని గత పాలకులు చెప్పుకుంటున్నారని విమర్శించారు. 2000 డబుల్ ఇండ్లు బినామీలకు కేటాయించారని ఆరోపించారు. ప్రభుత్వ పథకాలు- స్థానిక సమస్యలపై సీపీఐ (ఎం) ఖమ్మం డివిజన్ కమిటీ సర్వే నిర్వహించి, సమస్యల పరిష్కారం కోసం ధర్నా చేపట్టడం అభినందనీయమన్నారు. ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. పేదలకు ఇండ్ల స్థలాలు, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు, పింఛన్ల పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలని కోరారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఇస్తామన్న రూ.2,500 అమలు చేయాలన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద గత ప్రభుత్వం ఇచ్చిన రూ.1.25లక్షలతో పాటు తులం బంగారం హామీ... హామీగానే ఉండిపోయింది అన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం... 500 రోజులైనా ఆచరణలో విఫలమైందన్నారు. కోసినా డబ్బులు లేవని ముఖ్యమంత్రి, ప్రభుత్వం చేతులెత్తటం అవమానకరమని పేర్కొన్నారు. ప్రభుత్వం పేదల గురించి పట్టించుకోకుండా అందాల పోటీలు, సుందరీకరణల చుట్టూ తిరుగుతోందన్నారు. దరఖాస్తు పెట్టమంటారు... కార్డు ఇవ్వరు.. జనానికి ఓపిక నశిస్తోందన్నారు. కాంగ్రెస్ వాళ్లకు కాదు అర్హులందరికీ రాజకీయాలకతీతంగా పేదలకు స్థలాలు.. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు పారదర్శకంగా ఉండాలన్నారు. గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ లు, రోడ్లు, డ్రైన్లు తదితర నిర్మాణాల్లో అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. అవినీతికి తావు లేకుండా పథకాల అమలు చేయాలని కోరారు. మున్నేరు ఆర్సీసీ వాల్ నిర్మాణాన్ని వేగవంతం చేయాలన్నారు. తన డివిజన్ లోని వ్యవసాయ మార్కెట్ వెనుకాల ఇండ్లను తొలగించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రయత్నిస్తుండటం సరికాదని కార్పొరేటర్ యర్రా గోపి అన్నారు. మున్నేరు ఆర్సీసీ వాల్, తీగల వంతెన నిర్మాణాలతో ఇండ్లు, స్థలాలు కోల్పోతున్న నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం పరిహారం ఇవ్వాలని కార్పొరేటర్ యల్లంపల్లి వెంకట్రావు డిమాండ్ చేశారు.



కార్పొరేషన్ అధికారులు వచ్చి దరఖాస్తులు తీసుకొని సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చేంతవరకు ధర్నా కొనసాగించారు. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, బొంతు రాంబాబు, మాదినేని రమేష్, సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు తుమ్మా విష్ణువర్ధన్ రెడ్డి, బండారు రమేష్, ఎంఏ జబ్బార్, ఎస్. నవీన్ రెడ్డి, తిరుపతిరావు, మీరా సాహెబ్, పి . రమ్య, భూక్యా శ్రీనివాసరావు, డివిజన్ కమిటీ నాయకులు నాగుల్ మీరా, బోడపట్ల సుదర్శన్, ఉపేందర్, నాగసులోచన, వజినేపల్లి శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బషీర్, ఖమ్మం నగర కార్పొరేటర్లు ఎర్ర గోపి, ఎల్లంపల్లి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# అమెరికన్ కాన్సులేట్‌తో వై-యాక్సిస్ ఫౌండేషన్ అవగాహన ఒప్పందం




హైదరాబాద్,17 మే (క్రాంతి న్యూస్ ): అమెరికాలో యూనివర్సిటీలు అందిస్తున్న కోర్సులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్, ఒడిశా, తెలంగాణలో సేవలు అందిస్తోన్న వై-యాక్సిస్ ఫౌండేషన్‌తో అవగాహన ఒప్పందం కుదిరింది. సీజీ యూఎస్ కాన్సుల్ జెన్నిఫర్ లారెర్స్‌తో వై-యాక్సిస్ ఫౌండేషన్ ట్రస్టీ జేవియర్ అగస్టిన్ ఎంవోయూ చేసుకున్నారు.

# వైభవంగా హనుమాన్ శోభా యాత్ర



శంకరపట్నం,17 మే (క్రాంతి న్యూస్ ):కరీంనగర్ జిల్లాలోని శంకరపట్నం మండలంలోని లింగాపూర్ గ్రామంలో శనివారం హనుమాన్ శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు. స్థానిక ఆంజనేయస్వామి ఆలయం నుంచి గ్రామంలోని పురవీధుల గుండా ఈ యాత్ర సాగింది. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారికి మొక్కులు సమర్పించుకున్నారు.

## కుటుంబ సమేతంగా ప్రధాని మోడీని కలిసి నారా లోకేష్.. 2 గంటల పాటు చర్చలు..



న్యూ ఢిల్లీ ,17 మే (క్రాంతి న్యూస్ ):ప్రధాని నరేంద్ర మోడీతో సమావేశం అయ్యారు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్.. సాయంత్రం హస్తినకు చేరుకున్నారు మంత్రి నారా లోకేష్, ఆయన సతీమణి బ్రహ్మణి, కుమారుడు నారా దేవాన్ష్.. ఇక, సాయంత్రం 7.30 గంటల తర్వాత ప్రధాని మోడీని మర్యాదపూర్వకంగా కలిశారు.. ప్రధాని మోడీ ఆహ్వానం మేరకే ఢిల్లీకి వచ్చారు లోకేష్.. గతంలో విశాఖలో ఒకసారి , అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమం సందర్భంగా మరోసారి కుటుంబ సమేతంగా వచ్చి తనను కలవాలని మంత్రి నారా లోకేష్‌కి సూచించారు ప్రధాని మోడీ.. ఈ నేపథ్యంలో.. ప్రధాని మోడీ అపాయింట్‌ను కోరారు.. లోకేష్.. ఆయన అనంతపురం జిల్లా పర్యటనలో ఉండగా ప్రధాని అపాయింట్‌మెంట్ ఖరారు కావడంతో.. ఈ రోజు కుటుంబ సమేతంగా ఢిల్లీ చేరుకుని.. ప్రధాని మోడీతో డిన్నర్ మీటింగ్ అయ్యారు నారా లోకేష్.. ఈ సందర్భంగా ఏపీ అసెంబ్లీ ఎన్నికల మందు నారా లోకేష్ చేసిన "యువ గళం" పాదయాత్ర స్వీయ అనుభవాలతో కూడిన పుస్తకాన్ని%‰% ప్రధాని మోడీ ఆవిష్కరించారు.. మొత్తంగా ప్రధాని నరేంద్ర మోడీ నివాసంలో సుమారు రెండు గంటల పాటు కుటుంబ సమేతంగా గడిపారు ఏపీ మంత్రి నారా లోకేష్..

## తాడిపత్రి పోలీసులకు జేసీ వార్నింగ్.. బుధవారం వరకు టైం ఇస్తున్నా..!



అనంతపురం ,17 మే (క్రాంతి న్యూస్ ):అనంతపురం జిల్లా తాడిపత్రి పోలీసులకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి. పెద్దవడుగూరు మండలంలో పర్యటించిన మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి.. ఈ సందర్భంగా పోలీసుల నిర్లక్ష్య వైఖరిపై ఫైర్ అయ్యారు.. తాడిపత్రి నియోజకవర్గంలో పలు సమస్యలను పరిష్కరించడంలో పోలీస్ వ్యవస్థ పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.. పెద్దవడూగురు మండలంలో రెండు నెలలుగా ఇండియన్ గ్యాస్ పంపిణీ జరగడంలేదని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదన్న ఆయన.. గ్యాస్ పంపిణీలలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు.. ఇక, తాడిపత్రి సీవీఆర్‌టీ ఇంజనీరింగ్ కళాశాలపై కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు పోలీసులు అని దుయ్యబట్టారు.. వచ్చే బుధవారంలోపు వారిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.. ఒక వేళ బుధవారం లోపు వారిపై కేసు నమోదు చేయకపోతే తాడిపత్రి పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగుతాం అంటూ పోలీసులకు డెడ్‌లైన్ పెట్టారు మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి..

## మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తుంది.. ఓపికతో ఉండండి..!



ఏపీ ,17 మే (క్రాంతి న్యూస్ ): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుంది.. అప్పటి వరకు నాయకులు, కార్యకర్తలు ఓపికతో ఉండాలి అని సూచించారు మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ.. విశాఖలో ఆయన మాట్లాడుతూ.. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న ఇచ్చిన హామీలు అమలు చేయలేదని విమర్శించారు.. అయితే, అనుకున్న సమయానికి కమిటీలు పూర్తి చేయాలని ఆదేశించారు.. కూటమి పాలనలో విశాఖ అవినీతికి అడ్డాగా మారింది.. అమ్మఒడి, రైతు భరోసా, ఫీజు రియాంబర్స్ మెంట్ లేదు.. గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారు.. దేశ చరిత్రలో ఎన్నడూ లేనంతగా ఏడాదిలో కూటమి ప్రభుత్వం అప్పు చేసింది. తెచ్చిన డబ్బుకు లెక్క లేదని ఆరోపించారు.

రుషికొండ అద్భుత కట్టడమే.. రుషికొండలో అవినీతి జరిగితే బిల్లులు ఎందుకు చెల్లించారు అని ప్రశ్నించారు బొత్స.. కక్ష సాధింపు చర్యలను ప్రజలు హర్షించరన్న ఆయన.. కార్యకర్తలకు, నాయకులకు ఏ సమస్య ఉన్న మా దృష్టికి తీసుకురండి.. పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి, వైసీపీ మీకు అండగా ఉంటుందని నాయకులు, కార్యకర్తలకు సూచించారు మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ..

## ఎమ్మెల్యే సుజనా చౌదరిని పరామర్శించిన సీఎం చంద్రబాబు



హైదరాబాద్,17 మే (క్రాంతి న్యూస్ ): ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు.. హైదరాబాద్ బంజారాహిల్స్ సాగర్ సొసైటీలో నివాసం ఉంటున్న భాజపా ఎమ్మెల్యే సుజనాచౌదరిని పరామర్శించారు. ఇటీవల లండన్ పర్యటనలో ప్రమాదవశాత్తూ గాయపడిన ఆయన కుడి భుజానికి శస్త్ర చికిత్స జరగడంతో వైద్యుల సూచనల మేరకు విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ క్రమంలో సీఎం పరామర్శించి ఆరోగ్య పరిస్థితి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సుజనాచౌదరి త్వరగా కోలుకొని, తిరిగి ప్రజా సేవకు పునరంకితం కావాలని చంద్రబాబు ఆకాంక్షించారు.

## అరెస్ట్‌ల వెనుక రాజకీయ కుట్ర కోణం.. అక్రమ అరెస్టులకు అదరం, బెదరం..!



ఏపీ ,17 మే (క్రాంతి న్యూస్ ): ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి అరెస్ట్ వెనుక రాజకీయ కుట్ర కోణం ఉంది.. అక్రమ అరెస్టులకు అదరం, బెదరం అని వ్యాఖ్యానించారు మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత అంబటి రాంబాబు.. గుంటూరులో మీడియాతో మాట్లాడిన ఆయన.. మరికొద్ది రోజుల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తుంది.. కూటమి ఏడాది పాలనలో అక్రమ అరెస్టులు తప్ప ఏమీ లేదు అని దుయ్యబట్టారు.. రాజకీయ నాయకుల అరెస్టులే కాకుండా ఐపీఎస్ అధికారులపై కూడా అక్రమ కేసులు నమోదు చేసి, అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు.. వైఎస్ జగన్ హయాంలో పని చేశారని ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిని అరెస్ట్ చేశారన్న ఆయన.. చంద్రబాబుకు నీచపు రాజకీయాలు కొత్త ఏమీ కాదు. గతంలో కాంగ్రెస్ పార్టీతో జతకట్టి జగన్ ను అక్రమ కేసులతో జైలులో పెట్టి ఇబ్బంది పెట్టారు. ఇలాంటి అక్రమ కేసులకు భయపడేది లేదు. న్యాయస్థానాల ద్వారా పోరాటం చేస్తాం అన్నారు..

ఏపీ స్కిల్ స్కాంలో చంద్రబాబు జైలుకు వెళ్లాడనే కోపంతో వైసీపీ నేతలను, వైసీపీ హయాంలో పని చేసిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై అక్రమ కేసులు పెట్టి, జైలుకు పంపిస్తున్నారని ఆరోపించారు అంబటి రాంబాబు.. పులి మీద చంద్రబాబు, నారా లోకేష్ స్వారీ చేస్తున్నారు.. ఆ స్వారీ చేయటం ఆపగానే ఆ పులి ఇద్దరిని మింగేస్తుందని వ్యాఖ్యానించారు.. అమ్మ ఒడి వంటి పథకాలను ప్రజలు అడగకుండా చంద్రబాబు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నాడు.. అందుకే ఈ అక్రమ అరెస్ట్‌లు అంటూ ఆరోపణలు గుప్పించారు మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత అంబటి రాంబాబు..

## భారత సైనికుల వీరోచిత పోరాటం మరువలేనిది



దర్శి,17 మే (క్రాంతి న్యూస్ ): భారత సైనికుల వీరోచిత పోరాటం మరువలేనిదని టీడీపీ ని యోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పేర్కొన్నారు. పాకిస్తాన్‌పై భారత సైనికులు నిర్వహించిన సిందూర ఆపరేషన్ విజయవంత మైన సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న తిరంగా యాత్రలో భాగంగా దర్శిలో శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. యువకులు దేశభక్తి ని చాటుతూ వంద అడుగుల పొడవుగల జాతీ య జెండాను ర్యాలీలో ప్రదర్శించారు. ఈసందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ శత్రుదేశాల ఎ త్తులను చిత్తు చేయడంలో భారతదేశం ఘన విజయం సాధించిందన్నారు. ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో నడుస్తున్న కూటమి ప్రభుత్వం తీసుకున్న సాహసోపే త నిర్ణయాలతో శత్రుదేశం ఘోర ఓటమి చవిచూసిం దన్నారు. మన సైనికులు చూపుతున్న సాహసానికి అందరం మద్దతు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవ ణ్‌కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో, కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ సారథ్యంలో నడుస్తున్న కూటమి ప్రభుత్వాలు ప్రజలకు ఎంతో మేలు చేకూర్చే కార్యక్ర మాలు అమలు చేస్తున్నాయన్నారు. దేశరక్షణే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నా యన్నారు. ప్రజలందరూ ప్రభుత్వా లు తీసుకునే నిర్ణయాలకు మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉం దన్నారు.

కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, మున్సిపల్ ఛైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, తహసీల్దార్ ఎం.శ్రావణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ వై.మహేశ్వరరావు, టీడీపీ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్, పట్టణ అధ్యక్షుడు యాదగిరి వాసు, మాజీ అధ్యక్షుడు దారం సుబ్బారావు, పుల్లలచెరువు చిన్నా, నారపుశెట్టి మధు, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

మహిళల అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం చి త్తశుద్ధితో కృషి చేస్తుందని టీడీపీ నియో జకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. సీఎం చంద్రబాబు ఎన్నికల ముందుఇచ్చిన సూపర్‌సిక్స్ హామీల్లో భా గంగా ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తున్నట్లు ప్రకటించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మహిళల తరుపున కూట మి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పా రు. రైతన్నల కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీ భవ నిధులు విడుదల చేస్తున్నట్లు చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్నివర్గాల ప్రజల అభ్యున్నతికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నాయని ఆమె పేర్కొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి భాద్యత




కనిగిరి,17 మే (క్రాంతి న్యూస్ ):పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. స్వచ్ఛాంధ్ర – స్వ ర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పట్ట ణంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక చర్చి సెంటరులో జరిగిన మానవహారంలో ఆయన మాట్లాడారు. వాయుకాలుష్య నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలన్నారు. ప్లాస్టిక్ వాడకం విపరీతంగా పెరిగిపోయిందని, వాటి వాడకం నియంత్రించాలని కోరారు. భూమి పొరలను ప్లాస్టిక్ దెబ్బతీస్తూ వృక్షాల పెరుగుదలకు విఘాతం కల్పిస్తుం దన్నారు. భూమి నుంచి సెగలు పెరిగి నానాటికి ఉష్ణోగ్రత శాతం పెరిగిపోయి ప్రజల ప్రాణాలకు నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. వేసవిలో ఎండలు విపరీతంగా ఉన్నాయన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండటంతోపాటు ఆరోగ్యహితమైన పండ్ల రసాలు, మజ్జిగ, నిమ్మరసాలు వంటివి సేవించాలన్నారు. వడదెబ్బ సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈసందర్భంగా పామూరు బస్టాండు షెల్టర్‌లో పాదచారులకు, ప్రయా ణికులకు మజ్జిగ పంపి ణీ చేశారు. మానవతా సంస్థను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ప్రజాహితం కోసం సేవ చేయాలని పిలు పునిచ్చారు. ప్రతిఒక్క రూ విధిగా విరివిగా మొక్కల నాటాలని ఎమ్మెల్యే కోరారు. పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు.కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఆర్డీవో శివరామిరెడ్డి, తహసీ ల్దార్ రవిశంకర్, మున్సిపల్ ఛైర్మన్ గఫార్, మున్సిపల్ కమిషనర్ జోసఫ్ దానియేలు, అంగన్‌వాడీ సూపర్‌వైజ ర్ పార్వతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కుట్రలు, కుతంత్రాలు దేశాన్ని ఏమీ చేయలేవు!



గుంటూరు,17 మే (క్రాంతి న్యూస్ ):ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన నేపథ్యంలో దేశ సైనికులకు కృతజ్ఞతలు తెలుపుతూ అనంతపురంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. త్రివిధ దళాల సైనికులకు సంఘీభావంగా.. జాతీయ జెండా చేత పట్టుకుని నగర వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్.. ఎమ్మెల్యేలు దగ్గుపాటి, పల్లె సింధూర, బండారు శ్రావణి ఇతర ప్రజా ప్రతినిధులు సహ జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, ఎస్పీ జగదీష్ ,మాజీ సైనికులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నగరంలోని ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్స్ నుండి సప్తగిరి సర్కిల్ వద్ద ఉన్న జాతీయ జెండా స్తంభం వరకు జాతీయ జెండాలను ప్రదర్శిస్తూ తిరంగా యాత్ర నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ ద్వారా ప్రపంచానికి మన త్రివిధ దళాల సత్తా చాటామన్నారు. ఉగ్రవాదం పేరుతో దేశాభివృద్ధిని అడ్డుకునే కుట్రలు, కుతంత్రాలు దేశాన్ని ఏమీ చేయలేవన్నారు. మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో మన దేశ సైన్యం శక్తి ఏంటన్నది యావత్ దేశానికి తెలిసిందన్నారు. పెహల్గాంలో అమాయక పర్యాటకుల ప్రాణాలు తీస్తే.. మన సైనికులు కేవలం ఉగ్రవాద శిబిరాలపై మాత్రమే దాడులు చేశారన్నారు.

గుంటూరులో ఆపరేషన్ సింధూర్ సైనికులకు మద్దతుగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు నసీర్ అహ్మద్, రామాంజనేయులు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, మేయర్ కోవెలమూడి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు. ర్యాలీకి భారీగా హాజరైన ప్రజలు.. జాతీయ జెండాలతో నగరవీధులలో ర్యాలీ నిర్వహించారు. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. పహల్గాంలో ఉగ్రవాదుల దాడి అత్యంత దుర్మార్గం అని పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్‌తో ఉగ్రవాదులను అంతం చేశామనన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొన్న సైన్యానికి హట్సాఫ్ అని, దేశం కోసం ప్రాణాలు అర్పించిన మురళీ నాయక్ త్యాగాన్ని దేశ ప్రజలు మర్చిపోరన్నారు. ఎన్డీఏ ప్రభుత్వానికి దేశ రక్షణే మొదటి ప్రాధాన్యం అని పెమ్మసాని చెప్పుకొచ్చారు.

# కేంద్రం రైతులకు ఇచ్చే అమౌంట్‌కు సమానంగా జమ చేస్తాం, ఆ రోజు నుంచి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం: చంద్రబాబు

కర్నూలు,17 మే (క్రాంతి న్యూస్ ):రైతన్నలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభవార్త చెప్పారు. కేంద్రం ఇచ్చే కిసాన్ నగదుకు సరిసమానంగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేస్తామన్నారు. కర్నూలు జిల్లా పాణ్యం నియోజకవర్గంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీ క్యాంప్ రైతుబజార్‌కు ఆయన వెళ్లారు. అక్కడ రైతులు, పారిశుధ్య కార్మికులతో మాట్లాడారు. కూరగాయల వ్యర్థాలతో ఎరువుల తయారు చేసే విధానాన్ని పరిశీలించారు. అనంతరం ధనలక్ష్మి నగర్‌లో ఉద్యానవన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.



రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించాలంటూ ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రతినెలా మూడో శనివారం ఇళ్లు, పరిసరాల్లోని శుభ్రతపై దృష్టిపెట్టాలని కోరారు. కర్నూలు జిల్లాలో పర్యటిస్తున్న చంద్రబాబు.. స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్రలో భాగంగా ఈ మేరకు ప్రజలతో ప్రమాణం చేయించారు. రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించాలని ప్రజలకు సూచించారు. ఉద్యోగులు సైతం ప్రతి మూడో శనివారం శుభ్రతపై దృష్టిపెట్టాలన్నారు. ప్రపంచం మెచ్చుకునేలా రాష్ట్రంలో యోగా కార్యక్రమాలు నిర్వహించబోతున్నట్లు చంద్రబాబు తెలిపారు. కర్నూలులోని రైతుబజార్‌కు రూ.6కోట్లు కేటాయించి ఆధునికీకరిస్తామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

కర్నూలు ప్రజావేదికలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంకా ఏం మాట్లాడారంటే.. “రాష్ట్రంలో 125 రైతు బజార్‌లు ఉన్నాయి. కాలక్రమంలో వాటిపై దృష్టి పెట్టలేదు. వీటిని ఆదర్శ రైతు బజార్‌లుగా తయారు చేస్తాం. 175 నియోజకవర్గాల్లో 175 రైతు బజార్‌లు ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధర, ప్రజలకు సరసమైన ధరలకు కూరగాయలు అందిస్తాం. మూడో శనివారం ఎవరూ ఆఫీసుల్లో పని చేయొద్దు. ఆఫీసును శుభ్రం చేసి పచ్చని చెట్ల కింద విశ్రాంతి తీసుకోవాలి. వైజాగ్‌లో ప్రధాని మోదీ ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని ప్రపంచం మెచ్చేలా నిర్వహిస్తాం. సెల్ ఫోన్ ప్రభావం వల్ల పిల్లలు, పెద్దలు అనారోగ్యానికి గురవుతున్నారు. యోగా వల్ల ఆరోగ్యంగా ఉంటారు.” అని చంద్రబాబు అన్నారు

“ప్రపంచంలో ఏదీ వేస్ట్ కాదు. ప్రతి ఒక్కటీ విలువైనదే. తడి చెత్త, పొడి చెత్త కాన్సెప్ట్ ను తీసుకొచ్చి పవర్ గ్రిడ్ కు శ్రీకారం చుట్టాను. ప్రస్తుతం ఇవి రెండు ఉన్నాయి. గత ప్రభుత్వం 84 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను రోడ్లపై వదిలేసింది. మంత్రి నారాయణను అక్టోబర్ రెండో తేదీ నాటికి ఆ చెత్తను తొలగించాలని ఆదేశించా. ఇప్పటివరకూ రోడ్లపై 54 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించారు. మెప్మా డ్వాక్రా సంఘాలను సమన్వయం చేస్తా. సుధారాణి అనే మహిళ మిద్దె తోటలపై ప్రపంచవ్యాప్తంగా విప్లవం తీసుకొచ్చారు. డ్వాక్రా సంఘాల ద్వారా ప్రపంచానికి ఆడ బిడ్డల శక్తి ఏమిటో తెలియజేశాం. చెత్త నుంచి కంపోస్టు ఎరువులను తయారు చేసి రైతులకు సప్లై చేసే బాధ్యత డ్వాక్రా సంఘాలకు అప్పగిస్తున్నా.” అని చంద్రబాబు తెలిపారు.

“జపాన్ లో రోడ్లపై ఎక్కడ చెత్త కనపడదు. రోడ్లపై ఉన్న పేపర్లను ఇంటికి తీసుకెళ్లి డస్ట్ బిన్ లో వేయడం సామాజిక బాధ్యత. పల్లె పుష్కరిణి అనే కార్యక్రమం ద్వారా చెరువులు శుభ్రం చేసి చెరువు చుట్టూ పచ్చదనం ఉండేలా చూస్తాం. అనంతపురం జిల్లాలో ఓడిఎఫ్ గ్రామాలు సక్సెస్ అయింది. దేశంలోనే ఎక్కడా లేనిది మన రాష్ట్రంలో త్వరలో పేదల సేవలో అనే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నా. త్వరలోనే దీపం పథకం లబ్ధిదారులకు డబ్బులు అకౌంట్‌లలో జమ చేస్తాం. డిఎస్సీ ద్వారా 16,500 ఉద్యోగాలను స్కూల్‌లు ఓపెన్ చేసే లోపు పూర్తి చేస్తాం. ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ పాఠశాలలు తెరిచే లోగా తల్లికి వందనం ఇస్తామని చంద్రబాబు చెప్పారు.

ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

“నాకు ఎన్ని కష్టాలు వచ్చినా భరిస్తా.. కానీ ప్రజలకు కష్టాలు రానివ్వను. కేంద్రం రైతులకు ఇచ్చే నగదుకు సమానంగా మూడు విడతల్లో రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేస్తాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. నేనూ రాయలసీమ బిడ్డనే. రాయలసీమను రతనాల సీమ చేయడమే నా లక్ష్యం. రాయలసీమలో ఒకప్పుడు ఫ్యాక్షన్ సంస్కృతి ఉండేది. దాన్ని కూకటివేళ్లతో పెకిలించా. దీనివల్ల అభివృద్ధికి అవకాశం ఏర్పడింది. రాయలసీమ నాలుగు జిల్లాల్లో నాలుగు ఎయిర్ పోర్టులు ఉన్నాయి. దేశంలో ఎక్కడా నాలుగు జిల్లాల్లో నాలుగు ఎయిర్ పోర్టులు లేవు. త్వరలోనే ఓర్వకల్లు మండలంలోని గ్రీన్ ఎనర్జీ సంస్థ నుంచి దేశవ్యాప్తంగా కరెంటు సరఫరా కానుంది.

మండు వేసవిలో కూడా రాయలసీమ చెరువుల్లో నీరు నిండుగా ఉంది. ఇది నా చొరవ. పోలవరం - బనకచర్ల అనుసంధానం గేమ్ చేంజర్ కానుంది. దీని ద్వారా రాయలసీమ లోని ప్రతి ఎకరాకు నీరు అందించవచ్చు.ఓర్వకల్లు పారిశ్రామిక వాడకు నీళ్లు, రైల్వే ట్రాక్ తీసుకొచ్చే బాధ్యత నాది. కర్నూలు కార్పొరేషన్ పరిధిలోని 16 వార్డుల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం.” అని చంద్రబాబు వెల్లడించారు.


# టాస్ పడకుండానే మ్యాచ్ రద్దు.. నిష్క్రమించిన కోల్‌కతా..!




స్పోర్ట్స్ న్యూస్ ,17 మే (క్రాంతి న్యూస్ ):డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్ కు బిగ్ షాక్.. ప్లే ఆఫ్స్ చేరాలనుకున్న ఆ జట్టు ఆశలపై వరుణుడు నీళ్లు చల్లాడు. శనివారం చిన్నస్వామి స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తో జరగాల్సిన మ్యాచ్ రద్దు అయింది. వర్షం కారణంగా మ్యాచ్ నిర్వహణ అసాధ్యం కావడంతో ఇరుజట్లకు చెరొక పాయింట్ కేటాయించారు. దాంతో, ప్లే ఆఫ్స్ రేసు నుంచి అజింక్యా రహానే బృందం నిష్క్రమించగా.. ఆర్సీబీ మరో రెండు మ్యాచుల్లో ఒక్కటి గెలిచినా నాకౌట్‌కు దూసుకెళ్లుతుంది. పదిరోజుల విరామం తర్వాత ఐపీఎల్ చూద్దామని ఆశపడిన అభిమానులకు నిరాశే మిగిలింది. చిన్నస్వామి స్టేడియంలో కుండపోత కారణంగా ఆర్సీబీ, కోల్‌కతా మధ్య జరగాల్సిన మ్యాచ్ వర్షార్పణం అయింది. టాస్ సమయానికి ముందు నుంచే మొదలైన వర్షం.. రెండు గంటలకు పైగా కురుస్తూనే ఉంది. దాంతో, 10:23 గంటలకు పిచ్‌ను పరిశీలించిన అంపైర్లు, మ్యాచ్ రిఫరీ కనీసం 5 ఓవర్లు ఆడించడం కూడా కుదరని తేల్చారు.అనంతరం ఇరుజట్ల సారథులతో మాట్లాడి మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్టు చెప్పారు. దాంతో, ఇరుజట్లకు ఒక్కో పాయింట్ వచ్చింది. అయితే.. ఈ మ్యాచ్‌పై భారీ ఆశలు పెట్టుకున్న కోల్‌కతా గుండె పగిలింది. 12 పాయింట్లతో ఆ జట్టు ఎలిమినేట్ అయింది. ఆర్సీబీకి ఇంకా రెండు మ్యాచ్‌లు ఉండడంతో.. వాటిలో ఒక్కటి గెలిచినా ప్లే ఆఫ్స్ బెర్తు దక్కనుంది. రేపు జరుగబోయే డబుల్ హెడర్‌లో పంజాబ్ కింగ్స్ , ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు ఓడిపోతే.. రజత్ పాటిదార్ బృందం నేరుగా ప్లే ఆఫ్స్ చేరుకుంటుంది.

# ఆపరేషన్ సిందూర్’తో ప్రపంచానికి మనమేంటో చూపించాం: మోహన్ భాగవత్.

క్రాంతి న్యూస్ : శక్తిసామర్థ్యాలు ఉన్నప్పుడే ప్రపంచం మన మాట వింటుందని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భాగవత్ పేర్కొన్నారు. భారత్‌లో త్యాగాలతో కూడిన సంప్రదాయం కొనసాగుతుందని.. దీన్ని మనం కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. రాజస్థాన్‌లోని జయపురలో నిర్వహించిన రవినాథ్ మహారాజ్ వర్ధంతి కార్యక్రమానికి హాజరైన ఆయన.. ఆపరేషన్ సిందూర్‌ను ప్రస్తావిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.



“దేశంలో త్యాగాల సంప్రదాయం కొనసాగుతోంది. ఈ మేరకే మనం అందరు దేవుళ్లను పూజిస్తున్నాం. ప్రపంచ దేశాల్లో భారత్ పురాతనమైనది. అందుకే మన దేశానికి పెద్దన్నయ్యగా ప్రత్యేక స్థానం ఉంది. ప్రపంచ శాంతి కోసం భారత్ పాటుపడుతోంది. అయితే మనం పాటించే సంస్కృతీ సంప్రదాయలను, విశ్వాసాలను, మత సామరస్యాలను ప్రపంచానికి బోధించాల్సిన బాధ్యత కూడా మనపై ఉంది” అని ఆర్ఎస్ఎస్ చీఫ్ పేర్కొన్నారు.

ఇటీవల నెలకొన్న భారత్-పాక్ ఉద్రిక్తతలపై మోహన్ భాగవత్ ప్రస్తావిస్తూ.. మనం మరింత శక్తిమంతంగా ఉండాలని హితవు పలికారు. “భారత్ ఎవరినీ ద్వేషించదు. కానీ అధికారం ఉంటేనే ఈ ప్రపంచం మన మాట వింటుంది. ఇదే ప్రపంచ స్వభావం. కాబట్టి విశ్వశాంతి కోసం మనం మరింత దృఢంగా తయారు కావాలి. భారత్-పాక్ ఉద్రిక్తతల అనంతరం ప్రపంచానికి మనమేంటో చూపించాం’ అని మోహన్ భాగవత్ వ్యాఖ్యానించారు.

# ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ హాల్ టికెట్స్ విడుదల



హైదరాబాద్,17 మే (క్రాంతి న్యూస్ ): ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల హాల్ టికెట్స్ విడుదల అయ్యాయి. ఈ మేరకు ఇంటర్మీడియట్ బోర్డు అధికారికంగా ప్రకటించింది. ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు రాసే విద్యార్థులు తమ కాలేజీల్లో హాల్ టికెట్స్‌ను తీసుకోవచ్చు. లేదంటే ఇంటర్మీడియట్ బోర్డు వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకునేందుకు అవకాశం కల్పించారు. హాల్ టికెట్స్ కోసం www.tgbie.cgg.gov.in ను సంప్రదించొచ్చు. ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 22 నుంచి 28 వరకు రెండు సెషన్లలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు మొదటి సంవత్సరం పరీక్షలు , ద్వితీయ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 గంటల వరకు జరగనున్నాయి.

# సముద్రాన్నే తలపించిన చారిత్రక సన్నివేశం.. కరీంనగర్ సింహగర్జన : కేటీఆర్



హైదరాబాద్ ,17 మే (క్రాంతి న్యూస్ ): దశాబ్దాలపాటు దగాపడ్డ తెలంగాణ ప్రజల ఆకాంక్షలే లక్ష్యంగా ప్రత్యేక రాష్ట్ర సాధనకు పునాది వేసిన “తెలంగాణ సింహగర్జన”కు సరిగ్గా 24 ఏళ్లు అవుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గుర్తు చేశారు. కరీంనగర్ వేదికగా ఉద్యమ రథసారథి కేసీఆర్ ఆనాడు పూరించిన సమరశంఖం ఢిల్లీ వరకూ ప్రతిధ్వనించిన అపూర్వ సందర్భమది అని పేర్కొన్నారు. తెలంగాణ నలువైపుల నుంచి లక్షలాదిగా తరలివచ్చిన ఆ జనప్రవాహం.. ఓ సముద్రాన్నే తలపించిన చారిత్రక సన్నివేశమది. తెలంగాణ వచ్చేదా సచ్చేదా అని ఎంతో మంది అడుగడుగునా అవమానించినా, రకరకాలుగా అవహేళన చేసినా వెన్నుచూపని ఆ ధీరోదాత్తుడి సంకల్పం ప్రపంచ ఉద్యమాల చరిత్రలోనే ఓ చెరగని సంతకం. ఒక అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ, ఒక్కరితో మొదలైన ఆనాటి ప్రయాణం అనుకున్న గమ్యాన్ని ముద్దాడటమే ఒక చారిత్రక విజయమైతే.. ఇక ఉద్యమ నాయకుడే ఉత్తమ పాలకుడై, సాధించిన తెలంగాణను పదేళ్లలోనే దేశానికే దారిచూపి దీపస్తంభంలా తీర్చిదిద్దిన ఆ దార్శనికత.. ప్రతి తెలంగాణ బిడ్డకు ఎప్పటికీ గర్వకారణం అని కేటీఆర్ పేర్కొన్నారు. జై తెలంగాణ.. జై కేసీఆర్ అని కేటీఆర్ నినదించారు.

# 29 నుంచి దేశవ్యాప్తంగా వ్యవసాయ సంకల్ప్ అభియాన్




సైదాబాద్,17 మే (క్రాంతి న్యూస్ ):కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఏఆర్) అభివృద్ధి చేసిన కృషి సంకల్ప్ అభియాన్ దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని సెంట్రల్ డ్రైలాండ్ వ్యవసాయ పరిశోధన సంస్థ (క్రీడా) డైరెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సింగ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ నెల 29వ తేదీ నుంచి జూన్ 12 వరకు దేశవ్యాప్తంగా 700కి పైగా జిల్లాల్లో కొనసాగుతుందని కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ, గ్రామీణ అభివృద్ధి మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో జరిగిన సమావేశంలో ప్రకటించారని ఆయన తెలిపారు.

వ్యవసాయ శాస్త్రవేత్తలు, మంత్రిత్వ శాఖ అధికారులు, ఉద్యోగులు, స్థానిక కార్మిక సంఘాలతో బృందాలుగా ఏర్పాటు చేసి ప్రతిరోజు వివిధ గ్రామాలను సందర్శిస్తారని ఆయన తెలిపారు. రైతులతో నేరుగా సంభాషించి వ్యవసాయం గురించి అవగాహన కల్పించి, తగిన సలహాలను ఇస్తారని అన్నారు. ప్రయోగశాల నుంచి భూమికి అనే మంత్రాన్ని సహకారం చేసుకునేందుకు జరుగుతున్న ఈ అభియాన్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఆధునిక, ఆదర్శ వ్యవసాయంతో పాటు ఒక దేశం, ఒక వ్యవసాయం, ఒక బృందం అనే నినాదంతో దేశవ్యాప్తంగా 731 ఖుషి విజ్ఞాన కేంద్రాలు 100కు పైగా ఐసీఏఆర్ కేంద్రాలకు చెందిన అధికారులు పాల్గొంటారని ఆయన తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లోని రైతుల వద్దకు నేరుగా వెళ్లి క్షేత్రస్థాయిలో అధికారులు వివిధ అంశాలపై చర్చించి సలహాలు ఇస్తారని, రైతుల సందేహాలను పూర్తి చేస్తారని నివృత్తి చేస్తారని పేర్కొన్నారు.

ఆరోగ్య క్రాంతి
epaper.krtvnews.com

# ఆరోగ్యంగా ఉన్న గుండెపోటు రిస్క్..

హెల్త్ న్యూస్,17 మే (క్రాంతి న్యూస్ ): దేశంలో పెరుగుతున్న రక్తపోటు సమస్యపై అపోలో ఆసుపత్రులు ప్రత్యేక దృష్టి సారించాయి. దాదాపు 30 శాతం మంది భారతీయ వయోజనులు అధిక రక్తపోటుతో బాధపడుతున్నారని ఆసుపత్రి వర్గాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ పరిస్థితి గుండె సంబంధిత వ్యాధులు, పక్షవాతం, మూత్రపిండాల వైఫల్యం, అకాల మరణాలకు ప్రధాన కారణంగా మారుతోందని తెలిపాయి. ఈ సమస్య తీవ్రత అధికంగా ఉన్నప్పటికీ, చాలా మందికి తమకు రక్తపోటు ఉందనే విషయం తెలియకపోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో, జాతీయ ఆరోగ్య సంరక్షణ రంగంలో ప్రాధాన్యతలు మారాల్సిన అవసరం ఉందని అపోలో ఆసుపత్రులు అభిప్రాయపడ్డాయి.



కొత్త అధ్యయనాల ప్రకారం, సుమారు 30 కోట్ల మంది ప్రజలు రక్తపోటుతో బాధపడుతున్నారు. వీరిలో దాదాపు సగం మందికి తమ ఆరోగ్య పరిస్థితి గురించి తెలియదు. ముఖ్యంగా యువతలో ఈ సమస్య ఎక్కువవుతోంది. 2024లో 45 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారిలో 26 శాతం మందికి అధిక రక్తపోటు ఉన్నట్లు వైద్య పరీక్షల్లో తేలింది.

అపోలో హాస్పిటల్స్ వ్యవస్థాపకులు, ఛైర్మన్ డాక్టర్ ప్రతాప్ సి. రెడ్డి మాట్లాడుతూ, “భారతదేశం అనేక ఆరోగ్యపరమైన సవాళ్లను విజయవంతంగా ఎదుర్కొంది. ప్రతి విజయం వెనుక ప్రజల్లో అవగాహన పెంచడం, సామూహికంగా కృషి చేయడం ఉన్నాయి. అపోలో హాస్పిటల్స్‌లో, వ్యాధి రాకముందే జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యమని మేము విశ్వసిస్తాము. అపోలో ప్రోహెల్త్ వంటి కార్యక్రమాల ద్వారా, మేము 2.5 కోట్ల మందికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నాము. రక్తపోటును నిరంతరం పరిశీలించడం, విధానపరమైన మద్దతును బలోపేతం చేయడం, సాధారణ ఆరోగ్య పరీక్షలను దేశవ్యాప్తంగా ప్రాధాన్యతగా మార్చడం మా లక్ష్యం. ప్రతి భారతీయుడు ఆరోగ్యంగా, ఎక్కువ కాలం జీవించాలని మేము కోరుకుంటున్నాము” అని అన్నారు.

ముఖ్యంగా హైదరాబాద్ (68%), ఢిల్లీ (65%), చెన్నై (63%) వంటి ప్రధాన నగరాల్లో రక్తపోటు ఎక్కువగా వ్యాపించి ఉండటం ఆందోళన కలిగిస్తోంది. పట్టణాల్లోని ప్రజల జీవన విధానం, దీర్ఘకాలిక ఒత్తిడి, శారీరక శ్రమ లేకపోవడం వంటి కారణాల వల్ల గుండె సంబంధిత ప్రమాదాలు పెరుగుతున్నాయని ఇది సూచిస్తోంది.

యువతకు రిస్క్..

అపోలో హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్‌పర్సన్ డాక్టర్ ప్రీతారెడ్డి మాట్లాడుతూ, “రక్తపోటు అనేది కేవలం వయస్సు లేదా జన్యుపరమైన కారణాల వల్ల వచ్చే వ్యాధి కాదు. ఇది పట్టణాల్లోని యువతలో నిశ్శబ్దంగా విస్తరిస్తున్న ఒక పెద్ద సమస్యగా మారుతోంది. కేవలం రక్తపోటును కొలవడం మాత్రమే కాదు, ఒక వ్యక్తి యొక్క గుండె సంబంధిత ఆరోగ్యానికి సంబంధించిన అన్ని అంశాలను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. మనం కొన్ని కొలతల మీదే దృష్టి పెట్టకుండా, శరీరంలోని వివిధ సూచికల గురించి సమగ్రంగా తెలుసుకోవాలి. చిన్నపాటి తేడాలు కూడా భవిష్యత్తులో పెద్ద ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు” అని అన్నారు.

ఉప్పుతో ముప్పు..

ఆహారంలో ఉప్పు తగ్గించడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ఒత్తిడిని అదుపులో ఉంచుకోవడం వంటి సాధారణ జీవనశైలి మార్పుల ద్వారా రక్తపోటు వల్ల వచ్చే దాదాపు 80 శాతం గుండెపోటులు, పక్షవాతాలను నివారించవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు

# పాదాల పగుళ్లు ఇబ్బంది పెడుతున్నాయా..

హెల్త్ న్యూస్,17 మే (క్రాంతి న్యూస్ ): శీతాకాలంలో సహజంగానే చాలా మందికి పాదాల పగుళ్లు వస్తుంటాయి. కానీ కొందరికి అన్ని కాలాల్లోనూ ఈ సమస్య ఉంటుంది. ఇందుకు అనేక కారణాలు ఉంటాయి. ఎక్కువ సేపు నిలబడి ఉండడం, కేవలం వెనుక వైపు ఓపెన్ ఉండే షూస్ లేదా చెప్పులను ధరించడం, స్థూలకాయం, పలు రకాల చర్మ సమస్యలు ఉండడం వంటి కారణాల వల్ల పాదాల పగుళ్లు అనేవి కొందరికి అన్ని కాలాల్లోనూ వస్తుంటాయి. అయితే ఈ సమస్యను పరిష్కరించుకునేందుకు పలు ఇంటి చిట్కాలు అద్భుతంగా పని చేస్తాయి. పాదాల పగుళ్లను తగ్గించేందుకు కొబ్బరినూనె, ఆలివ్ ఆయిల్, బాదంనూనె, నువ్వుల నూనె అద్భుతంగా పనిచేస్తాయి. ఇవి పాదాల పగుళ్లను తగ్గించి చర్మాన్ని మృదువుగా, తేమగా మారుస్తాయి. రాత్రి పూట ఏదైనా ఆయిల్‌ను పాదాలకు రాయాలి. పాదాలకు సాక్స్ ధరించాలి. ఉదయం కడిగేయాలి. ఇలా చేస్తుంటే పాదాల పగుళ్లు తగ్గిపోతాయి.



తేనె : తేనె కూడా ఈ సమస్య నుంచి బయట పడేలా చేస్తుంది. తేనె చర్మానికి తేమను, మృదుత్వాన్ని అందిస్తుంది. మృత చర్మ కణాలను తొలగిస్తుంది. తేనెలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి పాదాల పగుళ్లను నయం చేస్తాయి. తేనెను పాదాలకు రాసి 30 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. లేదా రాత్రి పూట తేనెను పాదాలకు రాసి సాక్సులను తొడగాలి. మరుసటి రోజు ఉదయం కడిగేయాలి. ఇలా చేస్తున్నా కూడా పాదాల పగుళ్లను తగ్గించుకోవచ్చు. బియ్యం పిండి పాదాల పగుళ్లను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తుంది. ఇది మృత చర్మ కణాలను సులభంగా తొలగిస్తుంది. 2 లేదా 3 టేబుల్ స్పూన్ల బియ్యం పిండిలో 1 టేబుల్ స్పూన్ తేనె, కొన్ని చుక్కల యాపిల్ సైడర్ వెనిగర్ వేసి కలిపి పేస్ట్‌లా చేయాలి. దీన్ని పాదాలకు రాసి 30 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. ఇలా చేస్తున్నా కూడా ఫలితం ఉంటుంది. అయితే యాపిల్ సైడర్ వెనిగర్ మీ ఇంట్లో లేకపోతే సాధారణ వెనిగర్‌ను సైతం ఉపయోగించవచ్చు.

పెట్రోలియం జెల్లీ : పెట్రోలియం జెల్లీ పాదాలకు సంరక్షణ ఇస్తుంది. చర్మాన్ని మృదువుగా మార్చి తేమగా ఉంచుతుంది. చలికాలంలో దీన్ని పగిలిన చర్మం కోసం ఉపయోగిస్తారు. దీన్ని పాదాల పగుళ్లను తగ్గించేందుకు కూడా ఉపయోగించవచ్చు. మీ పాదాలను 15 నిమిషాల పాటు గోరు వెచ్చని నీటిలో ఉంచాలి. తరువాత పాదాలను బయటకు తీసి తడి పూర్తిగా ఆరనివ్వాలి. అనంతరం పెట్రోలియం జెల్లీలో కొన్ని చుక్కల నిమ్మరసం వేసి కలిపి ఆ మిశ్రమాన్ని పాదాలకు రాయాలి. అనంతరం సాక్సులను తొడగాలి. రాత్రి పూట ఇలా చేసి మరుసటి రోజు ఉదయం పాదాలను కడగాలి. ఇలా వారంలో 3 సార్లు చేస్తుంటే ఫలితం ఉంటుంది. సమస్య నుంచి సులభంగా బయట పడవచ్చు.

అరటి పండ్లు : అరటి పండ్లు, అవకాడో రెండు కూడా మాయిశ్చరైజింగ్ ఆయిల్స్, విటమిన్లను కలిగి ఉంటాయి. ఇవి పొడి చర్మాన్ని తేమగా మారుస్తాయి. చర్మం పగలకుండా చూస్తాయి. బాగా పండిన అరటి పండు గుజ్జులో బాగా పండిన అవకాడో గుజ్జును కాస్త కలిపి ఈ మిశ్రమాన్ని పేస్ట్‌లా తయారు చేయాలి. దీన్ని పాదాలకు రాసి 30 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. ఇలా వారంలో కనీసం 3 సార్లు చేస్తుంటే తప్పక ఫలితం ఉంటుంది. మీ పాదాలు సురక్షితంగా మారి అందంగా కనిపిస్తాయి. పాదాల పగుళ్లు తగ్గుతాయి. గ్లిజరిన్, రోజ్ వాటర్‌ను సమాన భాగాల్లో కలపాలి. అనంతరం అందులో కొన్ని చుక్కల నిమ్మరసం కలపాలి. ఈ మిశ్రమాన్ని పాదాలకు రాయాలి. 30 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. ఇలా రోజూ చేస్తుంటే పాదాల పగుళ్లను తగ్గించుకోవచ్చు.

## బీపీ వున్నవారు యాలుక్కాయను తింటే ఏమవుతుంది?



హెల్త్ న్యూస్,17 మే (క్రాంతి న్యూస్ ):ఏలకులు సుగంధ ద్రవ్యాలలో ముఖ్యమైనవి. వీటిలో పలు ఔషధీయ గుణాలు వున్నాయి. అవేమిటో తెలుసుకుందాము.రాత్రిపూట ఏలకును తిని ఒక గ్లాసు గోరువెచ్చని నీరు తాగితే అధిక బరువు, చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది.ఏలకులు తీసుకుంటుంటే రక్తప్రసరణ బాగా మెరుగుపడుతుంది. ఏలకులు రక్తపోటును తగ్గిస్తాయి, శ్వాసను మెరుగుపరుస్తాయి.ఏలకులు తీసుకునేవారిలో నిద్రలేమి సమస్య తగ్గడమే కాకుండా నిద్రలో వచ్చే గురక రాదు.ఏలకులు కిడ్నీలలో ఏర్పడ్డ మలినాలను తొలగించడంలో, కిడ్నీ స్టోన్స్ ఏర్పడకుండా నియంత్రిస్తాయి.చర్మంపై ఏర్పడ్డ నల్లమచ్చలను తగ్గించి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో యాలకులు దోహదపడతాయి.ఏలుక్కాయలు తింటుంటే జుట్టు చిట్లడం, ఊడిపోవడం వంటి సమస్యలు తగ్గి వెంట్రుకలు బలోపేతం అవుతాయి.

## అసిడిటీని తగ్గించే కొత్తిమీర రసం

హెల్త్ న్యూస్,17 మే (క్రాంతి న్యూస్ ): నిద్ర లేవగానే ఖాళీ కడుపుతో ఉదయం పూట కొత్తిమీర నీళ్ల తాగడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. ఆ ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాము. కొత్తిమీర నీరు ఎసిడిటీని తగ్గించడంలో చాలా మేలు చేస్తుంది.ఖాళీ కడుపుతో కొత్తిమీర నీళ్లు తాగడం వల్ల కడుపు సంబంధిత సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది.బరువు నియంత్రణలో, బరువు తగ్గడంలో



కొత్తిమీర నీరు ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.కొత్తిమీరలో ఉండే ఫైబర్ కడుపు నిండుగా ఉంచి ఆకలిని తగ్గిస్తుంది.మలబద్ధకం సమస్యను దూరం చేయడంలో కొత్తిమీర నీరు ఉపయోగపడుతుంది.కొత్తిమీర నీరు తీసుకోవడం వల్ల శరీరంలో నీటి శాతం పెరుగుతుంది. కొత్తిమీర థైరాయిడ్ సమస్యలకు సహజ నివారణగా పనిచేస్తుంది.



# క్రీడలు

epaper.krtvnews.com



## బుమ్రా వద్దే వద్దు!.. కెప్టెన్‌గా ఆ ఇద్దరిలో ఒకరు బెటర్: టీమిండియా మాజీ కోచ్

స్పోర్ట్స్ న్యూస్,17 మే (క్రాంతి న్యూస్ ):భారత టెస్టు జట్టు కొత్త కెప్టెన్ అంశంపై టీమిండియా మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి తన అభిప్రాయం పంచుకున్నాడు. జస్‌ప్రీత్ బుమ్రా ను మాత్రం ఎట్టిపరిస్థితుల్లోనూ సారథిగా నియమించకూడదని యాజమాన్యానికి సూచించాడు. పేస్ దళ నాయకుడికి బదులు యువ ఆటగాడికి పగ్గాలు అప్పగిస్తే బాగుంటుందంటూ ఇద్దరు స్టార్ల పేర్లు చెప్పాడు.



దిగ్గజాల వీడ్కోలు

కాగా ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ 2025-27 సీజన్ భారత్- ఇంగ్లండ్ సిరీస్‌తో మొదలుకానున్న విషయం తెలిసిందే. స్టోక్స్ బృందంతో ఐదు టెస్టుల్లో తలపడేందుకు టీమిండియా అక్కడకు వెళ్లనుంది. అయితే, ఈ కీలక పర్యటనకు ముందు కెప్టెన్ రోహిత్ శర్మ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించాడు.

ఇక దిగ్గజ బ్యాటర్ విరాట్ కోహ్లి కూడా రోహిత్ బాటలోనే సంప్రదాయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఈ క్రమంలో భారత జట్టు కొత్త కెప్టెన్, నాలుగో నంబర్‌లో బ్యాటింగ్ చేసే ఆటగాడు ఎవరన్న అంశాలు చర్చకు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఐసీసీ రివ్యూ షోలో భాగంగా ప్రజెంటర్, బుమ్రా సతీమణి సంజనా గణేషన్‌తో రవిశాస్త్రి తన అభిప్రాయాలు పంచుకున్నాడు.

బుమ్రానే ఫస్ట్ చాయిస్.. కానీ వద్దే వద్దు

"నా వరకైతే.. ఆస్ట్రేలియా సిరీస్ తర్వాత కచ్చితంగా జస్‌ప్రీత్ బుమ్రానే కెప్టెన్‌గా ప్రథమ ప్రాధాన్యం ఇవ్వగలిగే ఆటగాడు. అయితే, నేను జస్‌ప్రీత్ సారథి కావాలని కోరుకోవడం లేదు. ఎందుకంటే.. కెప్టెన్‌గా ఉంటే అతడిపై అదనపు భారం పడుతుంది.

బౌలర్‌గానూ బుమ్రా సేవలు కోల్పోయే పరిస్థితి వస్తుంది. అతడు తన శరీరాన్ని మరీ ఎక్కువగా కష్టపెట్టకూడదు. తీవ్రమైన వెన్నునొప్పి తర్వాత ఇటీవలే బుమ్రా తిరిగి మైదానంలో అడుగుపెట్టాడు. ఐపీఎల్ ఆడుతున్నాడు.

ఒత్తిడికి లోనయ్యే అవకాశం

అయితే, అక్కడ కేవలం నాలుగు ఓవర్ల బౌలింగ్ కోటా మాత్రమే ఉంటుంది. కానీ టెస్టుల్లో 10- 15 ఓవర్లు వేయాల్సి ఉంటుంది. ఇలా బౌలర్‌గా, కెప్టెన్‌గా అదనపు భారం పడితే అతడు తీవ్రమైన ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉంది" అని రవిశాస్త్రి పేర్కొన్నాడు.

ఆ ఇద్దరిలో ఒకరు బెటర్

ఇక యువ ఆటగాళ్లకు కెప్టెన్సీ ఇస్తే బాగుంటుందంటూ.. "కెప్టెన్‌గా శుబ్‌మన్ సరైన వాడు అనిపిస్తోంది. అతడికి అవకాశం ఇస్తే బాగుంటుంది. అతడి వయసు 25- 26 ఏళ్ల మధ్య ఉంటుంది. సారథిగా తనను తాను నిరూపించుకుంటే.. దీర్ఘకాలం కొనసాగల సత్తా అతడికి ఉంది.

రిషభ్ పంత్‌ను పక్కన పెట్టే వీలు లేదు. నా దృష్టిలో టీమిండియా టెస్టు కొత్త కెప్టెన్లుగా వీరిద్దరిలో ఒకరే అత్యుత్తమ ఎంపిక. మరో దశాబ్దకాలం పాటు టీమిండియాకు ఆడగలరు.

ఇప్పటికే ఇద్దరూ ఐపీఎల్‌లో జట్లకు కెప్టెన్లుగా వ్యవహరిస్తున్నారు. వారికి ఆ అనుభవం కూడా పనికివస్తుంది. అందుకే గిల్, పంత్‌లలో ఒకరికి టీమిండియా కెప్టెన్‌గా అవకాశం ఇస్తే బాగుంటుంది" అని రవిశాస్త్రి అభిప్రాయపడ్డాడు. గా జూన్ 20 నుంచి టీమిండియా- ఇంగ్లండ్ మధ్య టెస్టు సిరీస్ మొదలుకానుంది.

కాగా గతంలో ఇంగ్లండ్ పర్యటనలో ఓసారి భారత టెస్టు జట్టు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఇటీవల ఆస్ట్రేలియా టూర్‌లో భాగంగా బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో పెర్త్, సిడ్నీ టెస్టుల్లో టీమిండియాకు సారథ్యం వహించాడు. ఈ ఐదు టెస్టుల సిరీస్‌లో పెర్త్‌లో మాత్రమే గెలిచిన భారత జట్టు.. 1-3తో ట్రోఫీని చేజార్చుకుంది.

## ఇంగ్లండ్ టూర్: వారినే ఎంపిక చేయమని సెలక్టర్లకు బీసీసీఐ ఆదేశం!?

స్పోర్ట్స్ న్యూస్,17 మే (క్రాంతి న్యూస్ ): ఐపీఎల్-2025 ముగిసిన తర్వాత టీమిండియా ఆటగాళ్లు అంతర్జాతీయ షెడ్యూల్‌తో బిజీకానున్నారు. ఇందులో భాగంగా భారత జట్టు తొలుత ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. ఇరుజట్ల మధ్య ఐదు మ్యాచ్‌ల సిరీస్‌తో ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ 2025-27 సీజన్ ఆరంభం కానుంది.



తొలుత అనధికారిక టెస్టులు

అయితే, అంతకంటే ముందే భారత్-'ఏ'- ఇంగ్లండ్ లయన్స్ తో తలపడనుంది. ఇరు జట్ల మధ్య రెండు అనధికారిక టెస్టులు జరుగుతాయి. మే 30 నుంచి తొలి మ్యాచ్, జూన్ 6 నుంచి రెండో మ్యాచ్ జరుగుతాయి. ఆ తర్వాత భారత సీనియర్ జట్టు, భారత 'ఏ' టీమ్ మధ్య కూడా జూన్ 13 నుంచి ఒక నాలుగు రోజుల మ్యాచ్ జరుగుతుంది.

జైసూ, నితీశ్, గిల్, జురెల్ కూడా

ఈ నేపథ్యంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత్-'ఏ' జట్టును ప్రకటించింది. ఈ క్రమంలో దేశవాళీ క్రికెట్ గత సీజన్‌లో అద్భుతంగా చెలరేగిన బ్యాటర్ కరుణ్ నాయర్‌కు భారత టెస్టు టీమ్‌లో పునరాగమనం చేసేందుకు మరో అవకాశం లభించింది. ఇంగ్లండ్ 'ఏ' జట్టుతో రెండు ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లలో తలపడేందుకు సెలక్టర్లు ఎంపిక చేసిన భారత 'ఏ' జట్టులో కరుణ్ నాయర్‌కు చోటు లభించింది.

అదే విధంగా ఆస్ట్రేలియాతో బోర్డర్-గావస్కర్ ట్రోఫీ టెస్టు సిరీస్‌లో సభ్యులైన యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురేల్, నితీశ్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, సర్ఫరాజ్ ఖాన్, ఆకాశ్‌దీప్‌లను కూడా భారత 'ఏ' జట్టుకి సెలక్టర్లు ఎంపిక చేశారు. ఇంగ్లండ్‌లో పరిస్థితులను అర్థం చేసుకునేందుకు యువ ఆటగాళ్లకు ఈ ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు సరైన అవకాశంగా సెలక్టర్లు భావించారు.

వారినే ఎంపిక చేయమని బీసీసీఐ ఆదేశం!?

అయితే, ఈ జట్టు ఎంపిక సమయంలో బీసీసీఐ ఆచితూచి అడిగేసిందంటూ బోర్డు సన్నిహిత వర్గాలు వార్తా సంస్థ IANSకు ఆసక్తికర విషయాలు వెల్లడించాయి. "భారత్-'ఏ' జట్టు ఎంపిక విషయంలో ఒక విధమైన గందరగోళం నెలకొందనే చెప్పాలి. ఏ ఆటగాడిని తీసుకోవాలో అర్థం కాలేదు.

అప్పుడు బీసీసీఐ సెలక్టర్లకు ఓ సలహా ఇచ్చింది. ఐపీఎల్-2025 ప్లే ఆఫ్స్‌నకు చేరని జట్ల నుంచి ఆటగాళ్లను ఎంపిక చేయమని చెప్పింది. వారికి ప్రాధాన్యం ఉండేలా చూసుకోమంది. ఎందుకంటే.. భారత్-'ఏ' జట్టు మే 25న ఇంగ్లండ్‌కు బయలుదేరాల్సి ఉంది" అని బీసీసీఐ సన్నిహిత వర్గాలు వార్తా సంస్థతో చెప్పుకొచ్చాయి.

కాగా ఇంగ్లండ్‌కు వెళ్లే భారత్-'ఏ' జట్టులో గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుబ్‌మన్ గిల్, ఓపెనర్ సాయి సుదర్శన్‌లు ఉన్నారు. వీరి టీమ్ ప్లే ఆఫ్స్ రేసులో ముందుంది. మిగతా ఆటగాళ్ల జట్లు రాజస్తాన్ రాయల్స్ (యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్), సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఇషాన్ కిషన్, నితీశ్ రెడ్డి), చెన్నై సూపర్ కింగ్స్ (రుతురాజ్ గైక్వాడ్, ఖలీల్ అహ్మద్, అన్షుల్ కాంబోజ్ తదితరులు) ఇప్పటికే ప్లే ఆఫ్స్ పోటీ నుంచి నిష్క్రమించాయి.

ఇంగ్లండ్ పర్యటనకు ఎంపిక చేసిన భారత్-'ఏ' జట్టు

అభిమన్యు ఈశ్వరన్ (కెప్టెన్), ధ్రువ్ జురేల్ (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, కరుణ్ నాయర్, నితీశ్ కుమార్ రెడ్డి, శార్దుల్ ఠాకూర్, ఇషాన్ కిషన్, మానవ్ సుతార్, తనుశ్ కొటియాన్, ముకేశ్ కుమార్, ఆకాశ్‌దీప్, హర్షిత్ రాణా, అన్షుల్ కాంబోజ్, ఖలీల్ అహ్మద్, రుతురాజ్ గైక్వాడ్, సర్ఫరాజ్ ఖాన్, తుషార్ దేశ్‌పాండే, హర్ష్ దూబే, శుబ్‌మన్ గిల్, సాయిసుదర్శన్.

## ఈశ్వరన్ సారథ్యంలో.. ఇంగ్లండ్ పర్యటనకు ఇండియా 'ఏ'




స్పోర్ట్స్ న్యూస్,17 మే (క్రాంతి న్యూస్ ): త్వరలో ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనున్న భారత 'ఏ' జట్టును బీసీసీఐ ప్రకటించింది. దేశవాళీలో నిలకడగా రాణిస్తున్న అభిమన్యు ఈశ్వరన్ సారథ్యంలో 18 మంది సభ్యులతో కూడిన జట్టును ఎంపిక చేసింది. వికెట్ కీపర్ బ్యాటర్ ధ్రువ్ జురెల్ అతడికి డిప్యూటీగా వ్యవహరించనున్నాడు. గతేడాది బీసీసీఐ క్రమశిక్షణ చర్యలతో సెంట్రల్ కాంట్రాక్టుతో పాటు జట్టులో చోటు కోల్పోయిన ఇషాన్ కిషన్.. ఆశ్చర్యకరంగా 'ఏ' జట్టుకు ఎంపికయ్యాడు. దేశవాళీలో సంచలన ప్రదర్శనలు చేసిన కరుణ్ నాయర్ సుదీర్ఘ విరామం తర్వాత జట్టులోకి వచ్చాడు.  ఇక టీమ్‌ఇండియా రెగ్యులర్ ఓపెనర్ యశస్వి జైస్వాల్, రుతురాజ్, నితీశ్ కుమార్ రెడ్డి వంటి స్టార్ క్రికెటర్లు జట్టులో ఉన్నారు. కాగా ఇటీవల కాలంలో వన్డేలు, టీ20లలో నిలకడగా రాణిస్తున్న శ్రేయాస్ అయ్యర్ సైతం 'ఏ' జట్టులో ఉంటాడని ఆశించినా అతడికి నిరాశే ఎదురైంది. ఈశ్వరన్ సారథ్యంలోని భారత జట్టు.. ఇంగ్లండ్ లయన్స్‌తో మే 30న తొలి టెస్టు, జూన్ 6న రెండో టెస్టు ఆడనుంది. రోహిత్ శర్మ రిటైర్మెంట్ తర్వాత భారత టెస్టు జట్టు పగ్గాలు అందుకుంటాడని భావిస్తున్న శుభ్‌మన్ గిల్‌తో పాటు యువ బ్యాటర్ సాయి సుదర్శన్ రెండో మ్యాచ్‌కు అందుబాటులో ఉండనున్నారు.

## ఫైనల్‌కు అల్కరాజ్, గాఫ్

స్పోర్ట్స్ న్యూస్,17 మే (క్రాంతి న్యూస్ ):  ప్రతిష్టాత్మక ఫ్రెంచ్ ఓపెన్‌కు ముందు జరుగుతున్న ఇటాలియన్ ఓపెన్‌లో అగ్రశ్రేణి ప్లేయర్లు కార్లోస్ అల్కరాజ్ (స్పెయిన్), కోకో గాఫ్ (అమెరికా) ఫైనల్‌కు దూసుకెళ్లారు. శుక్రవారం జరిగిన పురుషుల సింగిల్స్ సెమీస్‌లో మూడో సీడ్ అల్కరాజ్ 6-3, 7-6 (7/4)తో ముసెట్టి (ఇటలీ)ని చిత్తుచేసి ఫైనల్ చేరాడు.



మహిళల సింగిల్స్‌లో గాఫ్ 7-6 (7/3), 4-6, 7-6 (7/4)తో కిన్వెన్ జెంగ్ (చైనా)ను మట్టికరిపించింది. ఫైనల్‌లో గాఫ్..జాస్మిన్ పవులిని(ఇటలీ)తో తలపడనుంది.

# “పోలీస్ అన్న” పాట ఆవిష్కరణ




● కానిస్టేబుల్ ఉద్యోగంతో కలను నెరవేర్చిన మార్క వెంకటేష్ గౌడ్ ● హాస్య కిరీటి ఆర్ ఎస్ నందా చేతులపై పోలీస్ అన్న పాట ఆవిష్కరణ ● తెలంగాణ పోలీస్ గొప్పతనం తెలిసేలా... పోలీస్ అన్న పాట - ఆర్ ఎస్ నందా.

తెలంగాణ పోలీస్ శాఖ సేవలను ప్రశంసిస్తూ రూపొందించిన “పోలీస్ అన్న” పాటను ప్రముఖ హాస్యకిరీటి ఆర్.ఎస్. నందా చేతుల మీదుగా ఓదెలలోని ఆయన స్వగృహంలో ఆవిష్కరించారు. ఈ పాటను యువ కవి మార్క్ వెంకటేష్ గౌడ్ రచించారు, ఇది ఆయన తొలి పాట.



మార్క వెంకటేష్ గౌడ్ ఇటీవలే తెలంగాణ పోలీస్ శాఖలో కానిస్టేబుల్ ఉద్యోగం సాధించారు. ఈ సందర్భంగా, తన మొదటి పాటను తన అభిమాన శాఖ అయిన పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు అంకితం చేశారు. సామాజిక అంశాలపై పాటలు రాయాలనే ఆసక్తితో, తన తొలి ప్రయత్నంగా ఈ పాటను రూపొందించారు.

కార్యక్రమంలో గణేష్, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్.ఎస్. నందా మాట్లాడుతూ, “పోలీసులు సమాజానికి వెన్నెముకలాంటివారు. వారి సేవలను ప్రశంసిస్తూ వచ్చిన ఈ పాటను ఆవిష్కరించడం నాకు గర్వంగా ఉంది,” అన్నారు.సమాజంలోని సానుకూల మార్పుల కోసం ఈ తరహా సృజనాత్మక ప్రయత్నాలు అభినందనీయం అని పలువురు అభిప్రాయపడ్డారు.

## హిలేరియస్‌గా 'భకాసుర రెస్టారెంట్' ట్రైలర్



ప్రముఖ కమెడియన్‌లు ప్రవీణ్ వైవా హర్ష ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'భకాసుర రెస్టారెంట్'. ఎస్‌జే శివ దర్శకుడిగా పరిచయం కాబోతున్న ఈ చిత్రాన్ని ఎస్‌జే మూవీస్ పతాకంపై లక్ష్మయ్య ఆచారి, జనార్థన్ ఆచారి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇటీవల ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేయగా.. విపరీతంగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. తాజాగా ఈ సినిమా నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. హారర్ కామెడీ జానర్‌లో వస్తున్న ఈ ట్రైలర్ చూస్తుంటే సినిమా హిలేరియస్‌గా ఉండబోతుందని తెలుస్తుంది.

షైనింగ్ ఫణి (బమ్‌చిక్ బంటి), కేజీఎఫ్ గరుడ రామ్, కృష్ణభగవాన్, శ్రీకాంత్ అయ్యంగార్, ఉప్పెన జయకృష్ణ, వివేక్ దండు, అమర్, రామ్‌పటాస్, రమ్య, ప్రాచీ ఠాకూర్, జబర్దస్త్ అప్పారావు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి డీఓపీ: బాల సరస్వతి, ఎడిటర్: మార్తండ్.కె.వెంకటేష్, సంగీతం: వికాస్ బడిస, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: వినయ్ కొట్టి, ఆర్ట్ డైరెక్టర్: శ్రీ రాజా సీఆర్ తంగాల, పీఆర్ఓ: ఏలూరు శ్రీను, మదూరి మధు, నిర్మాతలు: లక్ష్మయ్య ఆచారి, జనార్థన్ ఆచారి, దర్శకత్వం: ఎస్‌జే శివ

# నాన్న చాలా స్ట్రిక్ట్.. ఇంటి నుంచి పారిపోయి వచ్చేశా: విజయ్ వర్మ



తాను సినిమాల్లోకి వెళ్తానని చెప్పినప్పుడు ఇంట్లో వాళ్లు ఏమాత్రం అంగీకరించలేదని నటుడు విజయ్ వర్మ తెలిపారు. కుటుంబసభ్యుల ప్రోత్సాహం లేకపోవడం వల్లే తాను ఇంటి నుంచి పారిపోయి వచ్చేశానని తాజాగా ఇంటర్వ్యూలో చెప్పారు. ఇప్పుడు పరిస్థితులు చక్కబడ్డాయన్నారు.

“నటుడు కావాలని.. అందుకోసం తగిన శిక్షణ తప్పకుండా తీసుకోవాలని ఎక్కువగా అనుకునేవాడిని. అయితే, మా ఇంట్లో వాళ్లకు అది ఏమాత్రం నచ్చలేదు. మా నాన్న అంత స్నేహంగా ఉండేవారు కాదు. పిల్లలు క్రమశిక్షణగా ఉండాలనేది ఆయన ఉద్దేశం. అందుకే ఎవరికీ తెలియకుండా స్నేహితుల నుంచి డబ్బులు అప్పు తీసుకొని ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియాకు దరఖాస్తు చేసుకున్నా. అక్కడ సీటు వచ్చిన వెంటనే ఇంట్లో ఎవరికీ చెప్పకుండా పారిపోయి వచ్చేశా. సాధారణంగా ఇంటి నుంచి వచ్చేసేవారు ఎలాంటి ప్లాన్ లేకుండా బయటకు వచ్చేసి తర్వాత ఏం చేద్దామా? అని ఆలోచిస్తారు. నేను మాత్రం అలా కాదు. ముందే అన్నీ ప్లాన్ చేసుకొని వచ్చేశా” అని విజయ్ వర్మ తెలిపారు. ఇప్పుడు కుటుంబసభ్యులు తన విషయంలో ఎంతో గర్వంగా ఉన్నారని చెప్పారు.

హైదరాబాద్‌కు చెందిన విజయ్‌వర్మ దక్షిణాది చిత్రాల్లో పెద్దగా యాక్ట్ చేయకపోవడంపై మాట్లాడారు. అందుకు ప్రత్యేక కారణమంటూ ఏమీ లేదని చెప్పారు. చాలాఏళ్ల తర్వాత తానొక తెలుగు సినిమా చేశానన్నారు. 'పింక్', 'గల్లీ బాయ్', 'డార్లింగ్స్' వంటి చిత్రాలతో బాలీవుడ్‌లో నటుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు విజయ్ వర్మ. ప్రస్తుతం అక్కడ వరుస సినిమాలు, సిరీస్‌లు చేస్తున్నారు. ఆయన తెలుగులో నటించిన ఒకే ఒక చిత్రం 'ఎంసీఏ'. 2017లో ఇది విడుదలైంది.

## జూన్ 12న 'హరి హర వీరమల్లు' గ్రాండ్ ప్రెస్ మీట్..




ఏపీ డిప్యూటీ సీఎం, నటుడు పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న చిత్రాలలో హరిహర వీరమల్లు ఒకటి. పిరియడికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాకు రూల్స్ రంజన్ దర్శకుడు జ్యోతి కృష్ణ దర్శకత్వం వహిస్తుండగా.. రెండు భాగాలుగా వస్తున్న ఈ చిత్రం మొదటి పార్ట్ 'హరిహర వీరమల్లు పార్ట్: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో ప్రేక్షకుల రాబోతున్నది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ, బాబీ డియోల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. ఈ మూవీని జూన్ 12న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు ప్రకటించారు మేకర్స్. అయితే తాజాగా ఈ మూవీకి సంబంధించి సాలిడ్ అప్‌డేట్ వచ్చింది. ఈ మూవీకి సంబంధించి మే 21న గ్రాండ్ ప్రెస్ మీట్‌ను నిర్వహించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ ప్రెస్ మీట్‌లో సినిమాకు సంబంధించిన కీలక వివరాలను వెల్లడించనున్నట్లు సమాచారం.

## 'థగ్‌లైఫ్' ట్రైలర్ విడుదల




కమల్‌హాసన్ హీరోగా ప్రముఖ దర్శకుడు మణిరత్నం తెరకెక్కిస్తోన్న చిత్రం 'థగ్ లైఫ్'. పాన్ ఇండియా స్థాయిలో భారీ తారాగణంతో ఈ చిత్రం రూపొందుతోంది. జూన్ 5న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో ట్రైలర్ విడుదలైంది. గ్యాంగ్‌స్టర్ డ్రామాగా మణిరత్నం దీన్ని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. కమల్‌హాసన్ - మణిరత్నం కాంబోలో 36 సంవత్సరాల తర్వాత వస్తోన్న సినిమా కావడంతో ప్రేక్షకుల్లో దీనిపై అంచనాలు ఏర్పడ్డాయి. రాజ్‌కమల్ ఇంటర్నేషనల్ ఫిలింస్, మద్రాస్ టాకీస్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. త్రిష కథానాయిక. మలయాళ నటుడు జోజు జార్జ్‌తో పాటు హీరో గౌతమ్ కార్తీక్, ఐశ్వర్య లక్ష్మీ ఇందులో కీలక పాత్రలు పోషించనున్నారు. ఎ.ఆర్.రెహమాన్ స్వరాలు అందిస్తున్నారు.

## తెలుగులోకి అక్షయ్ 'కేసరి ఛాప్టర్ 2'.. ట్రైలర్ రిలీజ్




అక్షయ్‌కుమార్ హీరోగా నటించిన రీసెంట్ చిత్రం 'కేసరి ఛాప్టర్ 2' . కరణ్ సింగ్ త్యాగి దర్శకుడు. ఆర్.మాధవన్, అనన్య పాండే, రెజీనా కసాండ్రా తదితరులు కీలక పాత్రల్లో నటించారు. భారత స్వాతంత్రోద్యమ చరిత్రలో నెత్తుటి అధ్యాయం 1919లో జరిగిన జలియన్‌వాలా బాగ్ మారణకాండ ఉదంతాన్ని ఆధారంగా చేసుకుని ఈ సినిమా సిద్ధమైంది. ఇటీవల విడుదలైన ఈ చిత్రం బాలీవుడ్‌లో మంచి టాక్‌ను సొంతం చేసుకుంది. ఇప్పుడీ చిత్రం తెలుగులోనూ విడుదల కానుంది. సురేశ్ ప్రొడక్షన్స్ పతాకంపై మే 23న ఇది తెలుగులో విడుదల కానుంది. ఈనేపథ్యంలోనే చిత్రబృందం తాజాగా తెలుగు ట్రైలర్‌ను విడుదల చేసింది.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com